ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -253 పేజీలు - 08 వెల - 04/- గురువారం 17 జులై 2025

# జమ్మూకశ్మీర్ కు పూర్తి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలి

## మోదీకి రాహుల్ గాంధీ, ఖర్గే లేఖ





ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. ఈ నెల 21న ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జమ్మూకశ్మీర్ కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కోరారు. లఢఖ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేశారు. జమ్మూకశ్మీర్ కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని గతంలో మీరు హామీ ఇచ్చారని రాహుల్, ఖర్గే గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా జమ్మూకశ్మీర్ ప్రజలు పూర్తి రాష్ట్ర హోదా కోసం డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వారి అభ్యర్థన న్యాయసమ్మతమైనదని చెప్పారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర హోదా ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని... జమ్మూకశ్మీర్ విషయంలో ఆలస్యం చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించాయి.

# నిన్నటి తరం ఆయుధాలతో నేడు విజయం సాధించలేం..



### ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు

భారత సైన్యం ఆధునీకరణపై దృష్టి సారించాలన్న సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్

ఆధునిక యుద్ధ సన్నాహాల్లో సైబర్ దాడులు, డ్రోన్ ఆధారిత దాడులు కీలక పాత్ర పోషిస్తున్నాయని వ్యాఖ్య

మన శత్రువులు నిరంతరం కొత్త సాంకేతికతలను అవలంబిస్తున్నారన్న జనరల్ చౌహాన్

2లో

# మిథున్ రెడ్డికి లుకౌట్ నోటీసులు

**లిక్కర్ కేసులో ఏ4గా ఉన్న మిథున్ రెడ్డి**

**ముందస్తు బెయిల్ పిటిషన్ ను నిన్న కొట్టేసిన హైకోర్టు**

**దేశం విడిచి వెళ్లకుండా లుకౌట్ నోటీసులు జారీ**



అమరావతి,**జూలై 16 ఆంధ్రప్రగతి :** వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏపీ పోలీసులు భారీ షాక్ ఇచ్చారు. లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న ఆయనపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో ఆయన ఏ4గా ఉన్నారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన ప్రయత్నించారు. అయితే, ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు తిరస్కరించింది. ఆయన పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ ను కొట్టివేస్తూ ఏపీ హైకోర్టు నిన్న తీర్పును వెలువరించింది. ఈ క్రమంలోనే మిథున్ రెడ్డి దేశం విడిచిపోకుండా... ముందస్తు జాగ్రత్తలో భాగంగా పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. విదేశాలకు వెళ్లాలంటే అనుమతి తీసుకోవాలని నోటీసుల్లో పేర్కొన్నారు.



# జలవివాదాలకు ఉన్నతస్థాయి కమిటీ

## సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ

**ఇచ్చిపుచుకునే వాతవరనంలో చర్చలు జరిగాయన్న నిమ్మల**

న్యూఢిల్లీ, **జూలై 16 ఆంధ్ర ప్రగతి :**
తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు..

మిగతా 2లో






2లో

### జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా

సింగయ్య మృతి కేసులో తమపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలన్ పిటిషన్లు మరో రెండు వారాలకు విచారణను వాయిదా వేసిన హైకోర్టు



### నాడు మీరేం చేశారు?... చర్చకు సిద్ధమా?

జగన్ కు నాదెండ్ల మనోహర్ సవాల్

జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్న నాదెండ్ల

జగన్ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

2లో

# 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు మంత్రివర్గం ఆమోదం



**కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర మంత్రివర్గం**

**శుభాంశు శుక్లాను అభినందిస్తూ తీర్మానం**

**మంత్రివర్గ సమావేశ వివరాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్**

న్యూఢిల్లీ, **జూలై 16 ఆంధ్ర ప్రగతి :**
కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన' పథకానికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు.

మిగతా 2లో



### ప్రభుత్వానికి విపత్తుగా శాంతిభద్రతలు

ఫుల్ టైమ్ హోంమంత్రి లేకపోతే ఏం జరుగుతుందో చూస్తున్నాం: కేటీఆర్ ఫైర్

24 గంటల్లోనే ఇద్దరు రాజకీయ నాయకులు హత్యకు గురయ్యారన్న కేటీఆర్

రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కోసం అధికార యంత్రాంగం పని చేస్తోందని విమర్శ

2లో

# తప్పుడు కేసులకు లెక్క తేలుస్తాం

- రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో అధ్వాన్న పరిస్థితి
- కేసులకు భయపడేది లేనేలేదు
- వడ్డీతో సహా చెల్లించడంఖాయం
- ఈ ప్రభుత్వం మహా అయితే మూడేళ్లు ఉంటుంది
- కావాలనే తన పర్యటనలో రెచ్చగొట్టే చర్యలు
- చేసిన అప్పులకు చంద్రాబు లెక్కలు చెప్పాలి
- మీడియా సమావేశంలో మండిపడ్డ జగన్



అమరావతి,**జూలై 16 ఆంధ్ర ప్రగతి : :** తమపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా.. భయపడేది లేదు, ప్రజల తరఫున పోరాటం ఆగేది లేదు అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తెలిపారు. పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం అని వార్నింగ్ ఇచ్చారు. మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుందని,

మిగతా 2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

## ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం



**(మొదటి పేజీ తరువాయి)**
గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ- పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది.

అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం. అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్టుల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

# తప్పుడు కేసులకు లెక్క తేలుస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**
ఆ తర్వాత అన్నీ చెల్లిస్తామని హెచ్చరించారు. రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తున్నారని తమపై అభాండాలేశారని, సీఎం చంద్రబాబు ఏడాదిలోనే రూ.లక్షా 75 వేల కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ఎవరికీ ఏ స్కీమ్ ఇచ్చింది లేదు అని, మరి ఎవరి జేబుల్లోకి డబ్బులు వెళ్లాయో తెలియదన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా తప్పు తెలుసుకో అని, ఆలోచన మార్చుకో అని వైఎస్ జగన్ సూచించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ... '18 వేల కోట్లు- ప్రజలపై విద్యుత్ భారం మోపారు. ఏం పెరిగినా ఎవరూ మాట్లాడకూడదు, పెరిగిన బ్రతుకు భారం గురించి ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు. నాణ్యత లేని పనులు జరిగినా.. ఒక్క రూపాయికే భూములు ఇస్తున్నా ప్రశ్నించకూడదు. మేం మంచి జరిగేలా పీపీఏలు చేసుకున్నా.. ఇవాళ 4.60 రూపాయలకు పీపీఏ చేసుకున్నా అడగకూడదు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేది లేదు, ఆగేది లేదు. చంద్రబాబు పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుంది. ఆ తర్వాత అన్నీ చెల్లిస్తాం అని హెచ్చరించారు. ఇండో సోల్ కంపెనీకి గతంలో చేవూరు, రావూరులో ఇచ్చాం. అక్కడ రైతులు సంతోషంగానే భూములు ఇచ్చారు. వాళ్ల కోసం సేకరించిన భూములు వాళ్లకు ఇవ్వలేదు. అక్కడ వాళ్లకు పొగపెట్టి కరేడు పొమ్మన్నారు. రెండు పంటలు పండే భూములు ఇవ్వటానికి రైతులు ఇష్టంగా లేరు. బీపీసీఎల్ ల్యాండ్ ఇవ్వాలనుకుంటే మరోచోట ఇవ్వొచ్చు కదా. కృష్ణపట్నం పోర్టులో రామోజీరావు బంధువులకు 10 వేల ఎకరాలు భూమి ఉంది. ప్రకాశం జిల్లాలో కూడా చాలా భూమి అందుబాటులో ఉంది. ఫ్యాక్టరీలు రావాలనా లేదా వద్దనా? మీరు ఇదంతా చేస్తున్నారు. అనేక ఫ్యాక్టరీల యాజమాన్యాలు వీరి దెబ్బకు వెళ్లిపోతున్నారు. బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి సొమ్ము చేసుకోవాలని ఇదంతా చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. గతంలో మెరుగైన పోలీసింగ్ ఉండేది. ఎవరి మీద వివక్ష చూపించకుండా సమస్యల పరిష్కారం జరిగేది. ఇవాళ పోలీస్ అధికారులు చంద్రబాబు మాట వినకపోతే.. డీజీ స్థాయి అధికారి అయినా తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. పీవీ ఆంజనేయులు, సునీల్ కుమార్, సంజయ్ కుమార్, కాంతి రాణా టాటా, విశాల్ గున్నీ లాంటి అధికారులను వేధిస్తున్నారు. చాలా మంది పోలీస్ అధికారులకు అసలు పోస్టింగ్ లు లేవు. 8 మంది డీఎస్పీ లు సస్పెండ్, 80 మంది ఇన్స్పెక్టర్లు, వందల మంది కానిస్టేబుళ్లు పోస్టింగులు లేకుండా ఉన్నారు. ఏపీ డీఐజీ ఒక మాఫియా డాన్. ఒక నియోజకవర్గంలో ఏ పరిశ్రమ నడపాలన్నా ఎమ్మెల్యేకి కట్టే కప్పం కాకుండా పోలీసులు వసూలు చేస్తున్నారు. సగం వీళ్లు, మిగతా సగం పెద్దబాబు, చిన్నబాబుకు పంపిస్తున్నారు. ఇవన్నీ చూసి కొందరు ఐపీఎస్ అధికారులు రాజీనామాలు చేసి వెళ్లిపోతున్నారు. సిద్ధార్థ్ కౌశల్ లాంటి యువ అధికారి వేధింపుల వల్లే రాష్ట్రాన్ని, ఉద్యోగాన్ని వదిలి వెళ్లిపోతున్నారు. డీఐజీలతో వసూళ్లు చేయించి మొత్తం తమ దగ్గరకు తెప్పించుకుంటున్నారు. చంద్రబాబు ఇన్నాళ్లు రాజకీయాలు ఎలా చేశారు?. రాజకీయ పార్టీల హక్కులు ఆయనకు తెలియవా?. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు రాజకీయ పార్టీలకు లేదా?. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులకు గుడివాడ ఘటన అద్దం పడుతుంది. జెడ్పీ చైర్మన్ హారికపై టీడీపీ సైకోలు కర్రలతో, రాళ్ళతో దాడి చేసిన ఘటన. ఆమె చేసిన తప్పేంటి అని అడుగుతున్నా?. ఆమెపై ఎందుకు దాడి చేశారు, దుర్భాషలాడారో కూటమి నేతలు చెప్పాలి. చంద్రబాబును ప్రశ్నించే కార్యక్రమాన్ని ఏర్పాటు- చేస్తే అక్కడకు వెళ్తుంది.. తప్పేంటి?. సాయంత్రం ఐదు గంటలకు మొదలైతే 6.30 వరకు దాడి ఘటన కొనసాగింది. తిడుతూ.. కొడుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం, పోలీసులు తీరుపై జగన్ హాట్ కామెంట్స్ చేశారు. ఏపిలో రాజ్యాంగ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోచేతి నీళ్లు తాగే అధికారులను అవినీతిలో భాగం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. చంద్రబాబు మాట వినకుంటే తప్పుడు కేసులు పెట్టి పోలీస్ అధికారులను వేధిస్తున్నారని మండిపడ్డారు. తన మాట వినని పోలీస్ అధికారులు సస్పెండ్ చేయడం లేదా వీఆర్‌కు పంపించడం జరుగుతుందని జగన్ విమర్శలు గుప్పించారు. తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన సొంత ఇంటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. హైకోర్టు ఆదేశాలున్నా.. పోలీసులు అడ్డుతగులుతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై పచ్చ సైకోలు.. అదీ పోలీసుల సమక్షంలోనే దాడికి ప్రయత్నించారని, బీహార్‌లో ఉన్నామా ? ఆటవిక రాజ్యంలో ఉన్నామా ? చంద్రబాబు తనను తాను ప్రశ్నించుకోవాలి అని అన్నారు. చంద్రబాబు ఏం మంచి చేశారని జనం వస్తారు ? అని ప్రశ్నించారు. పాలకుల తప్పిదం వల్లే మామిడి రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మామిడి రైతులకు తాను సంఘీభావం తెలపడం తప్పా ? అని అడిగారు. ఎల్లో పేపర్లు.. టిష్యూ పేపర్లకు కూడా తక్కువేనని ఎద్దేవా చేశారు. బంగారుపాళ్యంలోనూ కేసులు పెట్టి.. అరెస్టులు చేశారని అన్నారు. రాష్ట్రంలో దిగజారిపోయిన పరిస్థితులు ఉన్నాయని ధ్వజమెత్తారు. సినిమా డైలాగులు చెప్పినా.. పోస్టర్లు ప్రదర్శించినా కేసులేనన్నారు. సినిమా డైలాగులు చెబితే చంద్రబాబుకి వచ్చిన నష్టమేంటి ? అని ప్రశ్నించారు. బాలకృష్ణ, పవన్ సినిమల్లో ఇంతకంటే దారుణమైన డైలాగులే ఉంటున్నాయి.. మరి వాటి సంగతి ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రతీ ఆలోచనా కుట్రేనని ఆరోపించారు. రైతులకు తోడుగా నిలిస్తే తమపై కేసులు పెట్టారు అని చెప్పారు. తమ వాళ్లను తాము పరామర్శించినా కేసులు పెడుతున్నారు అని నిప్పులుచెరిగారు. కావాలనే తన సెక్యూరిటీని తగ్గించారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తన పర్యటనల్లోనూ ఉద్దేశపూర్వకంగానే ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. తన పర్యటనలు అయ్యాక తప్పుడు కేసులు పెడుతున్నారు అని చెప్పారు. చంద్రబాబు ఆదేశాలతోనే పోలీసులు తమకు సహకరించలేదు అని జగన్ అన్నారు. రైతులు సమన్వయంతో ఉంటున్నారు కాబట్టే పరిస్థితి చేజారిపోవడంలేదు అని చెప్పారు. నిజంగా 50 వేలమంది 40 మంది మీద పడి ఉంటే పరిస్థితి ఏంటి ? అని అడిగారు. పోలీసులు ఉంటోంది తన పర్యటనల్లో భద్రత కలిపించేందుకు కాదు అని, తన కార్యక్రమానికి ఎవరూ రాకుండా ఉండేందుకు పోలీసులు.. ఇది ఆశ్చర్యం కలిగించే విషయం అని ఆరోపించారు. చంద్రబాబు ఈ విషయమై అడుగుతున్నా.. ప్రజాస్వామ్యంలో ఉన్నామా?.. ఇంకా ఎక్కడైనా ఉన్నామా అని జగన్ ప్రశ్నలు సంధించారు.

# నాడు మీరేం చేశారు?... చర్చకు సిద్ధమా?

**: జగన్ కు నాదెండ్ల మనోహర్ సవాల్**

**అమరావతి, జూలై 16 ఆంధ్ర ప్రగతి :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కానూరు సివిల్ సప్లై భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, జగన్ అవగాహన, బాధ్యత లేకుండా మాట్లాడుతూ అబద్ధాల ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. "రైతుల కోసం మీరు ఏం చేశారో చర్చకు సిద్ధమా?" అని ఆయన జగన్‌కు సవాల్ విసిరారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ, జగన్ ప్రజల తీర్పును అర్థం చేసుకోవాలని, ప్రజలు ఐదేళ్లకు ఒకసారి అధికారం ఇస్తారని జగన్ మరిచిపోయారా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో గుంతలు కూడా పూడ్చలేకపోయిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మద్యపాన నిషేధం, అమ్మ ఒడి వంటి హామీలను జగన్ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. జగన్ పాలనలో రైతులకు రూ.1674 కోట్ల ధాన్యం బకాయిలు ఎగ్గొట్టారని, గోదావరి జిల్లాలో క్రాఫ్ హాలిడే ప్రకటించి రైతులకు నరకం చూపించారని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఖరీఫ్, రబీ సీజన్లలో రూ.12,857 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసిందని, ఇందులో రూ.12,000 కోట్లు 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. కొంత ఆలస్యంతో రూ.1,000 కోట్లు 40 రోజుల్లో జమ చేశామన్నారు. జగన్ ఈ విషయంలో అవగాహన పెంచుకోవాలని, గూగుల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమాచారం ద్వారా వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. జగన్ బెంగళూరు నుంచి పనిచేస్తూ, నెలకు ఒకసారి రాష్ట్రానికి వచ్చి పర్యటనల పేరుతో అలజడి సృష్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు.

## జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**సింగయ్య మృతి కేసులో తమపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలన్ పిటిషన్లు**
**మరో రెండు వారాలకు విచారణను వాయిదా వేసిన హైకోర్టు**

అమరావతి, **జూలై 16 ఆంధ్ర ప్రగతి :**
వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై నిన్న హైకోర్టులో విచారణ జరిగింది. సింగయ్య మృతి కేసులో తమపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని వైఎస్ జగన్‌తో సహా పలువురు వైసీపీ నేతలు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసు దర్యాప్తుపై ఉన్నత న్యాయస్థానం స్టే విధించింది. నిన్నటి విచారణ సమయంలో వాదనలు వినిపించేందుకు సమయం కావాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరడంతో విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.
కాగా, వైఎస్ జగన్ పల్నాడు పర్యటనలో వైసీపీ కార్యకర్త సింగయ్య ప్రమాదవశాత్తు కారు కిందపడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఈ ఘటనపై వైఎస్ జగన్‌తో పాటు కారు డ్రైవర్, పలువురు వైసీపీ నేతలను నిందితులుగా చేర్చి పోలీసులు కేసు నమోదు చేశారు.

## ప్రభుత్వానికి విపత్తుగా శాంతిభద్రతలు

హైదరాబాద్ **జూలై 16 ఆంధ్ర ప్రగతి :**
మలక్ పేట్ లో సీపీఐ నేత చందునాయక్ ను దుండగులు తుపాకీతో కాల్చి చంపిన సంగతి తెలిసిందే. మరోవైపు మెదక్ జిల్లాలో కాంగ్రెస్ నేత, పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అనిల్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
రాష్ట్ర యంత్రాంగం మొత్తం వ్యక్తిగత ప్రతీకార రాజకీయాల కోసం, రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కోసం పని చేస్తే ఏం జరుగుతుందో చూస్తున్నామని కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి ఫుల్ టైమ్ హోంమంత్రి లేకపోతే ఏం జరుగుతుందో చూస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి, ఆయన సోదరులు రాష్ట్రాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని నడిపిస్తే ఏం జరుగుతుందో చూస్తున్నామని అన్నారు. ఎలాంటి అనుభవం, అవగాహన లేని వ్యక్తి సీఎం కుర్చీలో కూర్చుంటే ఏం జరుగుతుందో చూస్తున్నామని ఎద్దేవా చేశారు.
బీఆర్ఎస్ హయాంలో శాంతిభద్రతల పర్యవేక్షణలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా ఉండేదని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ హయాంలో 24 గంటల్లోనే ఇద్దరు రాజకీయ నాయకులు హత్యకు గురయ్యారని అన్నారు. క్షీణిస్తున్న శాంతిభద్రతలు, అభద్రతాభావం రేవంత్ ప్రభావానికి ఓ విపత్తుగా మారిందని చెప్పడానికి ఇది ఒక స్పష్టమైన ఉదాహరణ అని చెప్పారు.

## నిన్నటి తరం ఆయుధాలతో నేడు విజయం సాధించలేం..

**ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు**

ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కోవడానికి సంప్రదాయ ఆయుధాలు సరిపోవని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. భారత సైన్యం అత్యాధునిక సాంకేతికత, ఆధునిక యుద్ధ వ్యూహాలను అవలంబించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ మేరకు గతంలో 'ఆపరేషన్ సిందూర్'ను ఉదహరిస్తూ ఆధునిక సాంకేతికత ప్రాముఖ్యతను వివరించారు.
మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన ఒక రక్షణ సదస్సులో అనిల్ చౌహాన్ మాట్లాడుతూ.. సైన్యం ఆధునీకరణపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. "ప్రస్తుత యుద్ధాలను గత కాలపు ఆయుధాలతో గెలవడం సాధ్యం కాదు. ఆధునిక యుద్ధం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ టెక్నాలజీ, సైబర్ వార్‌ఫేర్, అధునాతన ఆయుధ వ్యవస్థలపై ఆధారపడి ఉంటుంది. ఆపరేషన్ సిందూర్ వంటి కార్యకలాపాలు ఈ వాస్తవాన్ని స్పష్టంగా చూపించాయి" అని ఆయన అన్నారు. ఈ ఆపరేషన్ విజయం ఆధునిక యుద్ధ పద్ధతులు, సాంకేతికత ప్రాముఖ్యతను రుజువు చేసిందని జనరల్ చౌహాన్ పేర్కొన్నారు.
ఆధునిక యుద్ధ సన్నాహాల్లో సైబర్ దాడులు, డ్రోన్ ఆధారిత దాడులు, ఇంటెలిజెన్స్ ఆధారిత కార్యకలాపాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జనరల్ చౌహాన్ తెలిపారు. భారత సైన్యం ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి తన సామర్థ్యాలను నిరంతరం అప్‌గ్రేడ్ చేసుకోవాలని, అందుకు ప్రభుత్వం, రక్షణ పరిశోధన సంస్థల సహకారం అవసరమని పేర్కొన్నారు. "మన శత్రువులు నిరంతరం కొత్త సాంకేతికతలను అవలంబిస్తున్నారు. మనం కూడా వాటికి తగ్గట్టుగా ముందుకు సాగాలి. ఆపరేషన్ సిందూర్ లాంటి విజయాలు మన సామర్థ్యాన్ని చూపిస్తాయి. కానీ మనం ఇంకా చాలా ముందుకు వెళ్లాలి" అని ఆయన అన్నారు. భారత సైన్యం ఇటీవల డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో) సహకారంతో అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీ, సైబర్ రక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేస్తోంది. జనరల్ చౌహాన్ ఈ ప్రయత్నాలను ప్రశంసిస్తూనే, రక్షణ బడ్జెట్‌లో సాంకేతిక పరిజ్ఞానానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.


## 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు మంత్రివర్గం ఆమోదం

**(మొదటి పేజీ తరువాయి)**2025-26 నుంచి ఆరేళ్ల కాలానికి ఈ పథకం 100 జిల్లాలను కవర్ చేసేలా ప్రణాళిక రూపొందించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచడం, పంటల్లో వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పంట కోత తర్వాత గ్రామస్థాయిల్లో దిగుబడులను నిల్వ చేయడానికి గోదాముల సదుపాయం, నీటి పారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడం వంటి లక్ష్యాలతో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని రూపొందించారు. 11 శాఖల్లోని 36 పథకాలు, రాష్ట్రంలోని ఇతర పథకాలు, ప్రైవేటు రంగంతో స్థానిక భాగస్వామ్యం ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తారు. కేంద్ర మంత్రివర్గ సమావేశంలో మరికొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఎన్టీపీసీకి రూ. 20 వేల కోట్ల పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అంతరిక్ష కేంద్రంలో 18 రోజులు గడిపి విజయవంతంగా భూమికి తిరిగి వచ్చిన శుభాంశు శుక్లాను అభినందిస్తూ తీర్మానం చేశారు.

## మా కూటమి గెలుస్తుంది..

**నేనే ముఖ్యమంత్రిని అని బీజేపీ చెప్పింది: పళనిస్వామి**

**వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు**
**గెలిచిన కూటమికి తమ పార్టీయే నాయకత్వం వహిస్తుందన్న పళనిస్వామి**
**అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్న బీజేపీ, అన్నాడీఎంకే**



తమిళనాడులో వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమి విజయం సాధిస్తుందని, తానే ముఖ్యమంత్రి అవుతానని బీజేపీ స్పష్టం చేసిందని అన్నాడీఎంకే నాయకుడు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి అన్నారు. తమిళనాడులో 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్నందున బీజేపీకి అన్నాడీఎంకే ఒక షరతు విధించింది. ఎన్నికల్లో గెలిస్తే తమ పార్టీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని బీజేపీకి స్పష్టం చేసింది. ఈ క్రమంలో పళనిస్వామి మాట్లాడుతూ, కూటమి గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కూటమికి తమ పార్టీనే నాయకత్వం వహిస్తుందని ఆయన అన్నారు. ఇది తన నిర్ణయమని కూడా పేర్కొన్నారు. తానే ముఖ్యమంత్రి అవుతానని బీజేపీ కూడా ప్రకటించిందని వెల్లడించారు. అంతకుమించి ఇంకేం కావాలని ఆయన ప్రశ్నించారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో, 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి పోటీ చేశాయి. అయితే జయలలితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అన్నామలై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటే తాము ఎన్డీయేలో ఉండబోమని 2023లో అన్నాడీఎంకే ప్రకటించింది. గత లోక్ సభ ఎన్నికల్లో వేర్వేరుగా పోటీ చేయడం వల్ల డీఎంకేకు లాభం చేకూరింది. ఇటీవల అన్నామలైని సారథ్య బాధ్యతల నుంచి తొలగించిన బీజేపీ, అన్నాడీఎంకేతో కలిసి వెళ్లాలని నిర్ణయించుకుంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

గురువారం 17 జులై 2025

### విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల వసతి గృహాల్లో

# మంచి భోజన సదుపాయం కల్పించండి.

...మంచిబోజనవసతి కల్పిస్తే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారు.

...వైఎస్సార్ నగర్లోని కస్తూరిబా బాలికల వసతి గృహం తనికి.

...వసతి గృహంకు అవసరమయ్యే ఫర్నిచర్ అందజేస్తాను. జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 16:** ప్రభుత్వ పాఠశాలలు,వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారం అందిస్తే విద్యార్థులు ఉన్నతసిఖరాలకు చేరుకుంటారని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆశాభావం వ్యక్తం చేశారు.పట్టణ శివారులోని వైఎస్సార్ నగర్లోని కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని ఎంఇఓ శివరాం ప్రసాద్ తో నంద్యాల బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు తనికి చేశారు.దేశవ్యాప్తంగా బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలు,వసతి గృహాల్లో బిజెపి నేతలు తనికీలు నిర్వహిస్తున్నారు.వసతి గృహంలో కలియతిరిగి విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినిలు భోజనం చేస్తుండడంతో వారివద్ద కింద కూర్చొని మూడు పూటల మీకు పెట్టే టిఫిన్,భోజనం బాగున్నాయా లేవ అని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినిలు ఆయనతో మాట్లాడుతూ మంచి రుచికరమైన భోజనం,టిఫిన్ వేడి,వేడిగా పెడుతున్నారని,ఇంటి భోజనం మాదిరిగా ఉందని చెప్పడం విశేషం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అన్ని ప్రాంతాల్లో ప్రజల జీవన విధానం ఎలా ఉంది,ప్రజలు సమస్యలతో ఉన్నారా,ఆహారసమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఎవరో చెప్పడం కంటే స్వయంగా చూడాలని బిజెపి నిర్ణయం మేరకు బిజెపి నాయకులు ప్రజల ముందుకు వెళు తున్నారని అన్నారు.సమాజంలో ఎందరో పేద వారు చదువు ,ఆహారం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రధానంగా చదువుపై మక్కువతో ఉన్నవారు తల్లిదండ్రుల ఆర్థిక పరిస్తితి తెలుసుకొని ప్రభుత్వ హాస్టల్స్,వసతి గృహాల్లో చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు.నంద్యాల పట్టణ శివారులోని కస్తూరిబా బాలికల వసతి గృహంలో తనికీలు సంతృప్తి నిచ్చాయన్నారు.వసతి గృహంలో గదులు,వంటశాల,క్లాస్ రూమ్స్ చక్కగా ఉన్నాయన్నారు.అక్కడ చదువుతున్న విద్యార్థినులతో మాట్లాడడంతో ప్రస్తుతానికి మాకు ఎలాంటి సమస్యలు లేవని చెప్పారు.మూడు పూటల ఇచ్చే టిఫిన్,భోజనం వేడిగా ఉంటూ ఇంట్లో మాదిరి రుచిగా ఉందని చెప్పారన్నారు.విద్యార్థినులు భోజనం చేస్తుండగా వారి వద్ద క్రింద కూర్చొని సొంత అన్నలా ఆప్యాయంగా వారితో పలకరించారు.ప్రభుత్వం నిర్వహించే పాఠశాలల్లో,హాస్టల్స్, వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం అందించాలని కోరారు.విద్యార్థులకు మంచిబోజనం అందిస్తే మంచి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులకు, దేశానికి మంచిపేరు తీసుకొస్తారన్నారు.పిల్లలు పనులకు పోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదవాలని కోరారు.పేద విద్యార్థులు చదువులకోసం ప్రభుత్వం మరిన్ని సదుపాయాలు కల్పించడానికి సిద్ధం అన్నారు.ప్రస్తుతానికి విద్యార్థినిలు ఆదుకోవడానికి ప్లే గ్రౌండ్ లేకపోవడం గమనించానని అన్నారు.అలాగే అక్కడ పనిచేస్తున్న గురువులు కూర్చునేందుకు సరైన కుర్చీలు లేకపోవడంతో సొంత నిధులతో పర్నిచర్ అందజేస్తానని హామీ ఇచ్చారు.ఆర్థికంగా బలపడినవారు ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనలు తలా ఒక చెయ్యివేసి ఆదుకోవాలని పిలుపునిచ్చారు.





### బాడీ బిల్డర్ లను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించి

# వారిని ఆర్థికంగా సహకరించాలి




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 16:** నంద్యాల డివైఎఫ్ఐ కార్యాలయంలో కడపలో నిర్వహించిన మిస్టర్ ఆంధ్రాలో పోటీలలో నంద్యాల పట్టణానికి చెందిన హుస్సేన్ భాష కి మూడో స్థానం రావడంతో హుస్సేన్ భాషకు డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు కే. ప్రభాకర్ మరియు నరసింహులు, మాజీ నాయకులు నరసింహ సన్మానం చేయడం జరిగిందని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకాన్ జిమ్ మరియు కోచ్ ఖాజావలి మరియు జిమ్ బాయ్స్ డివైఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి సాయి, అంజి, రమణ, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు మిస్టర్ ఆంధ్రలో మూడో స్థానం సాధించిన హుస్సేన్ భాషను అభినందిస్తూ అదేవిధంగా కోచింగ్ ఇచ్చిన ఐకాన్ జిమ్ మాస్టర్ ఖాజావలిని కూడా అభినందిస్తున్నామని అన్నారు. మిస్టర్ ఆంధ్రలో మూడో స్థానం సాధించడం అంటే నంద్యాల జిల్లాకు గర్వకారణమని అదే విధంగానే గత ప్రభుత్వం డివైఎఫ్ఐ గా అనేకసార్లు వారి దృష్టికి తీసుకువెళ్లిన బాడీ బిల్డర్ లను ఏమాత్రం పట్టించుకోలేదు కానీ ఇప్పుడు వచ్చిన టిడిపి ప్రభుత్వం ఏనా వారికి అన్ని విధాలుగా సహకరించాలని ఆర్థికంగా మరియు ప్రోత్సహించాలని అదేవిధంగా డివైఎఫ్ఐ యూత్ యువకులను ప్రోత్సహించడంలో ముందు ఉంటుందని ఆయన అన్నారు.

### ఉత్పాదన, సేవా రంగాల్లోని 25 యూనిట్లకు

# మొత్తం 96.08 లక్షల విలువైన రాయితీ.

**సింగిల్ డెస్క్ పోర్టల్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి.**

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 16:** ఉత్పాదన, సేవా రంగాల్లోని 25 యూనిట్లకు మొత్తం 96.08 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను మంజూరు చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి డి రాము నాయక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతుల ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 25 యూనిట్లకు మొత్తం 96.08 లక్షలు విలువైన రాయితీ ప్రయోజనాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోసం 116 దరఖాస్తులు అండగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 94 పరిశ్రమలకు అనుమతులు మంజూరు అయ్యాయని, వాటిలో 22 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని డిఆర్ఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. పిఎం విశ్వకర్మ పథకం క్రింద నమోదైన దరఖాస్తులను పరిశీలించి స్టేజ్-3కి పంపడం జరిగిందన్నారు. "వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్" (ఒక జిల్లా ఒక ఉత్పత్తి)లో భాగంగా జిల్లాలో ఎక్కువ ప్రాముఖ్యత ఉన్న వాటిని పెద్ద ఎత్తున ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ క్రింద చేపడుతున్న సర్వేను కూడా సంబంధిత అధికారులు పూర్తి చేసేలా చూడాలని సంబంధిత అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం ఎస్.మహబూబ్ బాషా, పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ రెడ్డి, ఎల్డీఎం శ్రీ రవీందర్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ శ్రీ కిషోర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజమహేంద్రనాథ్, నంది డైరీ మేనేజింగ్ డైరెక్టర్ కల్లూరి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరిస్తే రైతే రాజు




**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై16:** ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తే రైతే రాజు అని నంద్యాల రూరల్ ఏ డి ఏ చెన్నయ్య పేర్కొన్నారు. మండలంలోని బొల్లవరం గ్రామంలో జరిగిన రైతు శిక్షణ కార్యక్రమం ను వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించాలన్నారు. దానివల్ల భూసారం పెరగడంతో పాటు వాతావరణ కాలుష్యం తగ్గుతుంది అన్నారు. రైతులు తమ పంట పొలాల్లో పిచికారి చేసే వివిధ రకాల క్రిమిసంహారక, తెగుళ్ల నివారణ మందులు పరిమితంగా వాడాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలు వాడాలన్నారు. ప్రైవేట్ వ్యాపారులు యూరియాతోపాటు నానో యూరియా మరియు డిఏపి అంటగట్టడంతోపాటు దుబ్బు కట్టే గుళికలను కూడా అంటగడుతున్నారని రైతులు పేర్కొన్నారు. దీనికి ఏ డి ఏ స్పందిస్తూ నానో యూరియా మరియు డిఏపి వాడకం వల్ల రైతులకు ఎలాంటి నష్టం లేదని వాటిని పిచికారి సమయంలో వినియోగించుకోవచ్చని తెలిపారు. కానీ వ్యాపారులు దుబ్బు కట్టే గుళికలను, ఇతరములు ఏవైనా రైతులకు అంటగట్టాలని చూస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఏ డి ఏ చెన్నయ్య వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేశారు. రైతులకు పంట పొలాల్లో ఏమైనా సమస్యలు ఉంటే నంద్యాలలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంతో పాటు ఏడీఏ కార్యాలయాన్ని కూడా సంప్రదిస్తే పరిష్కార మార్గాలు చూపుతామన్నారు. రైతులు యూరియా కొరత ఏర్పడుతుందని ఆందోళన చెందుతున్నారని అలాంటి అపోహలు పెట్టుకోవద్దు అన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు సకాలంలో సొసైటీల ద్వారా ప్రస్తుతం అందజేస్తామని కొద్దిరోజుల అనంతరం గ్రామాల్లో ఉన్న రైతు సేవ కేంద్రం ద్వారా కూడా రసాయనిక ఎరువులు అందజేస్తామని దీనికి సాంకేతిక కారణాలవల్ల కొంత సమయం పడుతుందన్నారు. యూరియా, పొటాష్, ఇతర రకాల రసాయనిక ఎరువులు వివిధ రూపాల్లో మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని వాటిని రైతులు వినియోగించుకోవాలని కోరారు. (20. 20. 0 .13) భాస్వరం వాడకం తగ్గించి సింగిల్ సూపర్ ఫాస్పేట్( యస్ .యస్. పి) తక్కువ ధరకే లభిస్తుందని అవసరం అయితే దీనిని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. రైతుల ముఖ్యంగా వరి కాకుండా మెట్ట పంటలు వేసుకోవడం వల్ల సాగునీరు ఆదా కావడంతో పాటు పెట్టుబడులు తగ్గి లాభాలు పొందే అవకాశం ఉందని కాబట్టి రైతులు మెట్ట పంటలపై దృష్టి సారించాలని ఏడిఏ కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి, జెడిఏ కార్యాలయ అధికారి ఉమ గ్రామ వ్యవసాయ శాఖ అధికారిని మంజుల వీఆర్వో మాధవరావు, పంచాయతీ కార్యదర్శి నాగరత్న గ్రామ నాయకులు కిలారి వెంకటేశ్వర్లు, ఎర్రం శెట్టి నాగిశెట్టి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తప్పనిసరి.

**డిస్ట్రిక్ట్ ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ సిద్ధంగా ఉంచుకోవాలి. -జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 16:** పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకొని వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు పరిశ్రమల యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి పరిశ్రమల యాజమాన్యాలను ఆదేశించారు. అందుకు ముందుగా డిస్ట్రిక్ట్ ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అదే విధంగా పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించినప్పుడు సంబంధిత అధికారులను అందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓను జిఎం ను ఆదేశించారు. అదే విధంగా పిహెచ్సిల పరిధిలో ఎటువంటి పరిశ్రమలు ఉన్నాయి, అందులో ఏ విధమైన రసాయనాలు తయారు చేస్తారు అనే దానిపై వైద్య సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. పరిశ్రమల్లో కాలం చెల్లిన అగ్నిమాపక పరికరాలను వినియోగించకుండా ఎప్పటికపుడు వాటిని పరిశీలిస్తూ ఉండాలన్నారు. అదే విధంగా ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆటో అలారం, వర్క్ పర్మిట్ సిస్టమ్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని ఏవైనా అనుకొని సంఘటనలు జరిగినప్పుడు బాధితులకు జరిగిన నష్టాన్ని భర్తీ చేయలేదని అలా జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పరిశ్రమల నియమ నిబంధనల మేరకు ఎన్ని నిర్వహిస్తున్నారు, అందులో పాటిస్తున్న భద్రతా ప్రమాణాల గురించి పూర్తి స్థాయిలో వివరించారు. అదే విధంగా జిల్లాలో ఉన్న పరిశ్రమల చుట్టూ ఉన్న పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు భద్రతా ప్రమాణాలపై అగ్నిమాపక సిబ్బంది సహకారంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అనంతరం ప్రమాద నివారణలో భాగంగా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్ రెడ్డి, జిల్లా విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ, ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

### జనసేన ఆధ్వర్యంలో తెలుగుగంగకు

# జల హారతి కార్యక్రమం.



**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 16:** మహానంది మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో తెలుగు గంగ కు జల హారతి చీర శారే కార్యక్రమం బుధవారం నిర్వహించారు.మండల జనసేన పార్టీ అధ్యక్షులు మారెడ్డి రామయ్య ఆధ్వర్యంలో కూటమి జనసేన%డ% టిడిపి నాయకులు పాల్గొని జలహారతి సమర్పించారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది కరీఫ్ సీజన్కు 20 రోజుల ముందు తెలుగు గంగకు నీరు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. రైతులు పంట సాగుకు వరుణదేవుడు సహకరించడంతో జులై మాసంలోనే తెలుగు గంగకు నీరు రావడం ఎంతో శు భ పరిణామంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా గౌ,శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి అన్న కు కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ ఏడాది కూటమి ప్రభుత్వ పథంలో రైతులు సుఖ సంతోషంగా పంటలు సమృద్ధిగా పండి సంతోషం నిండాలని జలహారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మారెడ్డి రామయ్య, క్రాంతి కుమార్, కాకర్ల శివ నల్లబోతుల మల్లికార్జున, మహేష్ ,సుబ్రహ్మణ్యం, నాగరాజు, రాజ, కిట్టు, హారి,మురళి,కిరణ్ , మద్దిలేటి, ఉమాదేవి,శ్రీను, ప్రసాద్, సురేష్ గౌడ్, శివ నాగిరెడ్డి,శివుడు, దుర్గ, రాముడు,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ప్రజారోగ్యం, పర్యావరణానికి తీవ్ర ముప్పు..!



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 16:**

**నంద్యాల పట్టణంలో ప్లాస్టిక్ వాడకంపై అధికారులు, సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ కొరవడటంతో పరిస్థితి అదుపు తప్పుతోంది. నిబంధనలు ఉన్నప్పటికీ, ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు నామమాత్రంగానే ఉన్నాయని, దీనివల్ల ప్రజారోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని స్పష్టమవుతోంది.**

కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే నంద్యాలలో ప్లాస్టిక్ కాలుష్యం మరింత ఉధృతమై, తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది.మంచినీళ్ళ ప్యాకెట్లు ప్రజలు అధికంగా వాడి రోడ్లపై,కాల్వల్లో అధికంగా పడేస్తున్నారు.కాల్వల్లో పడవేటంవల్ల మురుగునీరు ముందుకు వెళ్లకుండా ఖాళీ అయిన నీళ్ల ప్యాకెట్లు అడ్డుపడి మున్సిపల్ సిబ్బందికి ఇబ్బందులు కలుగుతున్నాయి. పూలు,పండ్లకు సైతం ప్లాస్టిక్ కవర్లు వాడటంతో వాటిని అవసరం అయిపోయిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు.ఇక బార్లలో సైతం ప్లాస్టిక్ గ్లాసుల్లో మద్యం సేవిస్తున్నారు.గతంలో గాజు గ్లాసులు పెట్టే వారు ప్లాస్టిక్ గ్లాసులు వాడటంవల్ల ఏ బారులో చూసినా ప్లాస్టిక్ గ్లాసులు రోజు గుట్టలు,గుట్టలు పడుతున్నాయి.గాంధీ చౌక్ ప్రాంతంలో అధికంగా ప్లాస్టిక్ హెూల్సేల్ విక్రయించే దుకాణాలు అధికంగా ఉన్నాయి.నంద్యాలనుంచి గ్రామీణ ప్రాంత వాసులు ఇక్కడినుంచే కొనుగోలు చేస్తున్నారు.కోట్లలో ప్లాస్టిక్ వ్యాపారాలు జరగడం విశేషం.ప్లాస్టిక్ వ్యాపారులకు అండగా కొందరు రాజకీయ నాయకులు ఉండడంతో ఆ దుకాణాల్లో తనికీలు చేయాలన్నా అధికారులు సాహసించరు.పొరపాటున అధికారులు దాడులు నిర్వహిస్తే యూనియన్లు, చోటా మోటా రాజకీయ నాయకులు రంగప్రవేశం చేస్తారు.ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించుకుందాం...భావితరాలకు దృష్టిలో పెట్టుకొని ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం అని అధికారులు తూ, తూ మంత్రంగా పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తారు,ఆచరణ మాత్రం శూన్యం.ప్రజల నుంచి విమర్శలు ఇటీవల రావడం,కాల్వల్లో ప్లాస్టిక్ వార్తలు అధికంగా ఉండడంతో మొక్కుబడిగా ఒకసారి ఏమో తనికీలు చేసి చేతులు దులుపుకున్నారు.మరో వైపు మున్సిపాలిటీలో ఉన్నతాధికారులు ఎవరైనా వచ్చినా షరా మామూలుగా దాడులు చేయడం చీకటి ఒప్పందాలు,హస్తవాసి బాగా గిట్టుబాటు అయితే సైలెంట్ గా ఉండడం కొన్నేళ్లుగా జరుగుతున్న తతంగం మామూలే.ఇక పెళ్ళిళ్ళ సీజన్ మొదలైంది అంటే చాలు ఏ కళ్యాణ మండపం,ఫంక్షన్ హాల్స్ వద్ద గుట్టలు,గుట్టలు దర్శనం ఇస్తాయి.మూగజీవాలు వాటిని తినడంతో ఎన్నో ఆవు రోగాల భారిన పడటం,పశు వైద్యాధికారులు ఆపరేషన్ చేస్తే వాటి కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలే బయటికి వస్తాయి.మరో వైపు వ్యాపారులు మాత్రం పూట గడవడం కోసం వ్యాపారాలు చేస్తున్నామని,ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రాక స్వశక్తితో వ్యాపారాలు చేస్తున్నామని పేర్కొంటున్నారు.ప్రభుత్వం,అధికారులు ప్లాస్టిక్ తయారుచేసే ఫ్యాక్టరీలు మూయిస్తే సమస్య ఉండదన్నారు.మరో వ్యాపారంపై దృష్టి పెడతామంటున్నారు.అధికారులు కొత్తగా వచ్చినప్పుడు ఇదంతా మాకు మామూలే అని,ఎవరికి ఎక్కడ ఏమి చూసుకోవాలి చూసుకుంటే ఇవన్నీ ఉండవని చెప్పకనే చెపుతున్నారు.ప్రజలు సైతం ప్లాస్టిక్ వాడినా ఎక్కడ పడితే అక్కడ వేయకుండా,ముఖ్యంగా ప్లాస్టిక్ గ్లాసులు,కవర్లు కాల్వల్లో వేయకుంటే ఈ సమస్య ఉండదు.అధికంగా టీ తాగితే క్యాన్సర్ భారిన పడతారు అని చెపుతున్నా టీ హెూటల్స్ లో మాత్రం నేటికీ ప్లాస్టిక్ కప్పులు వాడుతున్నారు.అధికారులు టీ హెూటల్స్,బార్లు,కళ్యాణ మండపం,ఫంక్షన్ హాల్స్ లో ప్లాస్టిక్ వాడకుండా కట్టడి చేస్తే బాగుంటుందని మేధావులు పేర్కొంటున్నారు.మరో వైపు హెూల్సేల్ ప్లాస్టిక్ దుకాణాల యజమానులు ప్రతినెల ఒక చోటా రాజకీయనాయకుడు కనుసనల్లో అధికారులను బాగా చూసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్లాస్టిక్ నివారించి ప్రజల ఆరోగ్యాలు కాపాడుతారని ఆశిద్దాం.

### పట్టించుకోని అధికారులు, కానరాని సచివాలయం సిబ్బంది.

ప్లాస్టిక్ నిషేధం, నియంత్రణపై ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ, నంద్యాలలో వాటి అమలు శూన్యం. మునిసిపల్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకు తనిఖీలు నిర్వహించడం గానీ, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం గానీ చేయడం లేదు. దీనితో వ్యాపారులు, ప్రజలు ఎటువంటి భయం లేకుండా ప్లాస్టిక్‌ను విచ్చలవిడిగా వాడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం పర్యావరణ వినాశనానికి దారితీస్తోంది.



### టీ కొట్లలో ప్లాస్టిక్ గ్లాసుల వినియోగం.

#### ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

పట్టణంలో అత్యంత సాధారణంగా కనిపించే దృశ్యం టీ దుకాణాల్లో ప్లాస్టిక్ గ్లాసుల వినియోగం. నిత్యం వేలాది మంది ప్రజలు ఈ ప్లాస్టిక్ గ్లాసుల్లో టీ తాగుతున్నారు. వేడి పానీయాలు ప్లాస్టిక్‌తో కలవడం వల్ల రసాయన కాలుష్యం జరిగి, ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. జీర్ణ సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు కూడా దీనివల్ల రావచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. పట్టణంలో ఇన్ని అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజలు తమ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా ప్లాస్టిక్ గ్లాసుల వాడకాన్ని కొనసాగించడం ఆందోళన కలిగిస్తోంది.

### ప్రజల్లో కొరవడిన చైతన్యం

#### : మూగ జీవులకు మరణశాసనం.

ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి జరిగే నష్టంపై పట్టణ ప్రజల్లో కూడా పెద్దగా అవగాహన, చైతన్యం కనిపించడం లేదు. వాడిపారేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైనేజీలను పూడ్చివేయడం, భూమిని, నీటిని కలుషితం చేయడం వంటివి జరుగుతున్నాయి. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఆహారంగా భావించి తింటున్న ఆవులు, కుక్కలు వంటి మూగ జీవులు తీవ్ర అనారోగ్యాలకు గురై మృత్యువాత పడుతున్నాయి. ఇది పర్యావరణ సమతుల్యతకు పెద్ద ముప్పుగా మారుతోంది.పట్టణ ప్రజలు తమ ఆరోగ్యం, భవిష్యత్ తరాల క్షేమం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించడం అత్యవసరం. అధికారులు కూడా తక్షణమే స్పందించి, ప్లాస్టిక్ నియంత్రణ చర్యలను

## మహానందిలో ఎమ్మెల్యే పూజలు.

**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 16:**



మహానంది పుణ్యక్షేత్రంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి బుధవారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ముగిసిన మౌలాలి స్వామి జార్తుల వేడుకలు.




**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 16:**మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్ట వద్ద మౌలాలి స్వామి జార్తుల వేడుకలు బుధవారం ముగిసాయి. మొహరం పండుగ ముగిసిన 11వ రోజులకు మౌలాలి స్వామి జార్తుల వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.మంగళవారం రాత్రి కమిటీ సభ్యులు,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. రాత్రి మౌలాలి స్వామి అగ్ని ప్రవేశానికి భక్తులు పాల్గొని, ఎంతో కన్నులవిందుగా ఈ వేడుకలు నిర్వహించారు. పీర్ల చావిడి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మౌలాలి స్వామి పీరుకు దట్టీలు, పూల సూచికలు, గొడుగులు, ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రి నుండి ఉదయం వరకు స్థానికులే కాక వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి పూల సూచికలు, కానుకలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ఫతేహాలు నిర్వహించుకున్నారు. మౌలాలి స్వామి పీరు ఊరేగింపు సందర్భంగా భక్తులు వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ప్రజలందరూ కులమతాల కతీతంగా మౌలాలి స్వామి పీరు దగ్గరికి వెళ్లి, చక్కెర, టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి.

**అధికారులందరూ సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**









**ఆంధ్ర ప్రగతి మల్యాల(నందికొట్కూరు) జూలై 16:** ఈనెల 17న నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం పంపింగ్ స్టేషన్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలహారతి కార్యక్రమం నిర్వహించి నీటిని విడుదల చేయనున్న సందర్భంగా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లను మరియు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జేసి విష్ణు చరణ్ లతో కలిసి మల్యాల గ్రామంలోని హెలిపాడ్, నీటి పంపింగ్ స్టేషన్ జలహారతి నిర్వహించచే ప్రదేశం, సభాస్థలి మొదలగు ప్రాంతాలలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లు మరియు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులందరూ సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతాచర్యలు ఏర్పాటు చేయడంతో పాటు, ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి ప్రజా ప్రతినిధులు ప్రజలు ముఖ్యమంత్రి పర్యటనకు విచ్చేయనున్న సందర్భంగా ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్ కొరకు అనువైన ప్రదేశాలను ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ మరియు ఎస్పీ ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో అధికారులతో సమీక్షించి తగు సూచనలు సలహాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, పోలీసు అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి.

**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 16:**




భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నంద్యాల జిల్లా రెండవ మహాసభలు ఈనెల 30. 31న డోన్ లో నిర్వహిస్తున్న సందర్భంగా మహాసభల సంబంధించి కరపత్రాలను ఈరోజు సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో విడుదల చేసినట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ. నాయకులు ప్రకాష్. తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై అవతరించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నది. ఆవిర్భావం నుండి దేశ స్వాతంత్రం కోసం భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం సమరశీల పోరాటాలు నిర్వహించింది. ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు కోసం బ్యాంకుల జాతీయ కరణ. భూసంస్కరణ చట్టం ఉపాధి హామీ. సమాచార హక్కు ఆహార భద్రత చట్టం తీసుకురావడంలో క్రియ శీల పాత్ర పోషించింది. దేశ సమైక్యత సమగ్రత సమానత్వం కోసం పోరాడుతూనే ఉంటుంది. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ అయినా సూపర్ సిక్స్ అమలుకు నోచుకోలేదు. రాష్ట్రంలో మైన్ వైన్ ల్యాండ్ శాండు మాఫియా పాలక పార్టీలు ఏవైనా తన చర్యలు యధావిధిగా కొనసాగిస్తున్నాయి. ప్రాజెక్టుల పూర్తి పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి సాధించడం లేదు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గానికి వేతనాల పెంపు బకాయిల చెల్లింపు. ఉద్యోగ భద్రత .కనీస వేతన చట్టం. అమలులో తీవ్ర జాప్యం జరుగుతున్నది .విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పై దాటవేత వైఖరి అవలంబిస్తున్నది.

రాష్ట్ర విభజన సందర్భంగా ఏర్పాటు అయిన శివరామకృష్ణయ్య కమిటీ సిఫారసులు పరిగణము లోకి తీసుకొని అభివృద్ధిని వికేంద్రీకరించాలని అన్ని విధాల దగాపడ్డ రాయలసీమలో తెలంగాణ తరహా ఉద్యమం తలెత్తకుండా ఉండాలంటే రాయలసీమలో ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి తాగునీరు అందించేందుకు నిధులు నికర జలాలు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు.

డోన్ లో ఈ నెల 30. 31న జరిగే సిపిఐ రెండవ మహాసభలలో చర్చించి మన జిల్లా భవిష్యత్ కార్యచరణ తీసుకుంటుందని అన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ప్రభుత్వ బలవంతపు భూసేకరణ పై రాష్ట్ర స్థాయి సదస్సు..!

**కార్పొరేట్ శక్తులకు అప్పనంగా రైతుల భూములు. జిల్లాలో పొగాకు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.**

**ఉమ్మడి కర్నూలు జిల్లాలో వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టాలి.**

**ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 16:**
రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ఈనెల 20వ తారీఖున నంద్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం నంద్యాలలోని ఎన్జీవో కాలనీలో ఉన్న రైతు సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రాజశేఖర్ జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు తదితరులతో కలిసి కే.ప్రభాకర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సోలార్ ప్రాజెక్టు, గ్రీన్ ఎనర్జీ, ఎస్ ఈ జడ్ లు వివిధ ప్రాజెక్టుల పేరుతో శ్రీకాకుళం నుండి సత్యసాయి జిల్లా వరకు ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, గ్రామసభల అనుమతి లేకుండా ప్రభుత్వము ఇష్టానుసారంగా భూ సేకరణ చేపడుతూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తు చౌకబారుగా లక్షల ఎకరాల భూములను కట్టబెడుతుందని ఆయన ఆరోపించారు. 2013 భూ సేకరణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ, రైతులకు న్యాయంగా ఇవ్వాల్సిన పరిహారాన్ని నిరాకరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక ప్రభావిత అంచనా కూడా లేకుండా భూములు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నయం చూపడంతో పాటు ఆ కుటుంబంల్లో ఉపాధి చూపాలని,అలాంటిది ఏమి చేయకుండా ప్రభుత్వం రైతుల నుండి దౌర్జన్యంగా భూములను లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నం చేస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో బాధిత రైతులతో రాష్ట్రస్థాయి సరస్సు నంద్యాలలో 20వ తేదీన నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు ప్రముఖులు హాజరవుతున్నారని అందులో ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ సుంకర రాజేంద్రప్రసాద్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవింద రాజులు,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య తదితర ప్రముఖులు హాజరవుతున్నారని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర రైతంగానికి ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం నంద్యాల పర్యటనకు వస్తున్న సందర్భంగా నంద్యాల జిల్లా పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రకటన చేయాలని ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాల 30 వేల ఎకరాల్లో రైతులు పొగాకు పండించారని తీరా ఒప్పందం చేసుకున్న కంపెనీలు పొగాకు కొనుగోలు చేయడంలో ముందుకు రాకపోవడంతో పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకొని పొగాకు కొనుగోలుకు జిల్లాలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కోస్తా ఏరియాలో పొగాకు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ గత సంవత్సరం కంటే ఈ ఏడాది పోగాకు ధర బాగా పడిపోయిందని క్వింటాలు రూ.15 వేల నుండి రూ.18 వేల తో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

చంద్రబాబుకు రాయలసీమ ప్రాజెక్టులపై చిత్తశుద్ధి లేదు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు రాయలసీమ ప్రాంత రైతాంగం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే వేదవతి గుండ్రేవుల ప్రాజెక్టుల నిర్మాణాలను చేపట్టడంతో పాటు తెలుగంగ గాలేరు నగరి, హంద్రీ నీవా తదితర పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.14 వేల కోట్లు ఖర్చు చేస్తే 14 లక్షల ఎకరాల కు సాగునీరు ఇచ్చే అవకాశం ఉందని, అలాంటిది వదిలేసి 81 వేల కోట్లు ఖర్చు చేసి గోదావరి నుండి బాంకచర్లకు నీళ్లు రప్పించి రాయలసీమను సస్య శ్యామలం చేస్తానని, ఆరు లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాయలసీమ ప్రాంతాల రైతాంగం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న సత్వరమే పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 15 రోజుల కిందట శ్రీశైలం ప్రాజెక్టు నిండా నీళ్లు ఉన్నప్పటికీ వదలకుండా సీఎం చంద్రబాబు నాయుడు మీన మేషాలు వేస్తున్నారని, రాయలసీమ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు మల్యాల ఎత్తిపోతల నుండి హంద్రీ నీవా కాల్వకు నీళ్లు వదులడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రావడం జిల్లా రైతాంగాన్ని మభ్యపెట్టడానికేనని ఆయన విమర్శించారు. విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్ మాట్లాడుతూ పొగాకు రైతుల పట్ల ప్రభుత్వం స్పందించాలని, రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. జిల్లాలో మార్కెట్ ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు,జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు వెంకటేశ్వర్లు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఆర్యవైశ్య రాజకీయ యువకెరటం..!

## ఎమ్మెల్యే ఎన్నికలకు భవనాసి వాసు సిద్ధమా.

**నంద్యాలలో ప్రకంపనలు సృష్టిస్తున్న వాసు చేరిక.**

**రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్...నంద్యాలలో భవనాసి వాసు.**

**పోటీలో నిలబడితే గెలిపించుకుంటామంటున్న ఆర్యవైశ్యులు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై16:**
నంద్యాల రాజకీయాలు మారిపోతున్నాయి.సైలెంట్ గా ఉన్న ఆర్యవైశ్యులు లో బలమైన ఆర్యవైశ్యుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడంతో రాజకీయ మేధావులు ఆలోచనలో పడ్డారు.రాష్ట్రంలో రాజకీయాల్లో ఆర్యవైశ్యులు కొణిజేటి రోశయ్య,టి.జి.వెంకటేష్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాత్రమే అందరికీ తెలుసు.రాజకీయాలు పుట్టినప్పటినుంచి రాజకీయాల్లోకి ఆర్యవైశ్యులు పెద్దగా పట్టించుకోలేదు.ఆర్యవైశ్యులు త్యాగాలు ఎన్ని ఉన్నా రాజకీయంగా ఎదగలేకపోయారు.కొందరికి రాజకీయాల్లో ఆసక్తి ఉన్నా నేతలు తొక్కి పడేసేవారు.స్టేజిలో మాత్రం ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి అని చెపుతారు కానీ ఎవరైనా ఇంట్రెస్ట్ తో రాజకీయాల్లోకి చేరితే అనుకున్నారే ఎగతాళిచేసి దగ్గరుండి ఓడించేవని చేస్తారు.డబ్బు,పలుకుబడి,సేవా గుణం ఉన్నా నేతలు మాత్రం వాడుకొని వదిలేస్తారు.ఓట్ల పరంగా మూడో స్థానంలో ఉన్నా రాజకీయంలో మా స్తనం ఎక్కడ చూసినా కనిపించదు.ఈ నేపథ్యంలోనే కొన్నేళ్లుగా రాజకీయాల్లో ప్రత్యక్షంగా లేకపోయినా నేతలకు వెనకుండి రాజకీయాల్లో ముద్రవేసుకుని అందరూ నాయకు వాడుకొని ఆయన తగిన గుర్తింపు,పదవులు ఇవ్వకపోవడంతో అందరూ ఇంతే అనుకుని ఆయన వేసిన దెబ్బ,అబ్బా అనే విధంగా జనసేన పార్టీలో భవనాసి వాసు చేరడంతో నంద్యాల లోని కొందరు నాయకులకు బైర్లు కన్నాయని తెలుస్తోంది.పార్టీలో చేరినా ఇంకా నంద్యాలకు చేరుకోలేదు.నంద్యాలకు వస్తున్న వాసుకి భారీ ఘనస్వాగతం పలకడానికి ఆయనకు ఇష్టం లేకున్నా ఆర్యవైశ్యులు ఘనస్వాగతం పలికేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.డబ్బు,పలుకుబడి,సేవా గుణం,దైవ గుణం కల్గిన మంచి మనిషి కావడంతో రాజకీయంగా ఎదిగేందుకు పార్టీలకు అతీతంగా వాసు కు మద్దతు ఇచ్చేందుకు అన్నిప్రాంతాలలో ఉన్న ఆర్యవైశ్యులు మద్దతు పలికేందుకు సిద్ధంగా ఉన్నారు.మున్సిపల్ ఎన్నికలపై గురి పెట్టారా,వచ్చే ఎమ్మెల్యే ఎన్నికలపై గురిపెట్టరా ఆయన మదిలో ఏముందో అర్థం కానీ పరిస్థితి.ఆర్యవైశ్యులు మాత్రం ఎమ్మెల్యే ఎన్నికలకు వాసు ను నిలబెట్టి గెలిపించుకుంటామని చెప్పుకోవడం విశేషం.ఒక్కరూపాయి తీసుకోకుండా సైనికుల్లా పనిచేస్తామని ఆర్యవైశ్య సంఘాలు,యువకులు రెండురోజుల క్రితం సమావేశం ఏర్పాటుచేసుకుని చర్చించుకున్నట్టు సమాచారం.గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించిన సమావేశం జరగడంతో రాజకీయ నాయకుల గుండెల్లో అలజడి మొదలైనట్టు తెలుస్తోంది.వచ్చే ఎన్నికల్లో టికెట్ల ఆశించేవారు అందరూ యువకులే కావడం విశేషం.రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్...నంద్యాలలో జనసేన యువనాయకుడు భవనాసి వాసు అన్న సందేహం లేదు.ధైర్యంగా ప్రత్యక్షరాజకియల్లోకినాచిన వాసు అందరం కలిసి మద్దతు ఇద్దాం..ఆర్యవైశ్యుల సత్తా చాటుకుందాం.

# హిందీ టీచర్లకు బదిలీ ఫలాలు అందించాలి :బి.టి.ఎఫ్



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జులై 16:**
రాష్ట్రమంతటా ఇటీవలే ఉపాధ్యాయ సాధారణ బదిలీలు చేపట్టి అందరికీ బదిలీ ఆర్డర్స్ ఇవ్వగా బదిలీ పొందిన స్థానాలలో చేరడం జరిగిందని, అధికంగా హిందీ ఉపాధ్యాయులు బదిలీ ఆర్డర్స్ పొంది కూడా పూర్వపు పాఠశాలల్లో కొనసాగించున్నారని ఫలితంగా బదిలీ ఫలాలు అందక తీవ్రంగా నష్టపోవుచున్నారని బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ తెలిపారు.కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ ఒక హిందీ టీచరుకు రిలీవింగ్ ఆర్డర్స్ ఇస్తే, మిగతావారికి అందరికీ బదిలీ ఫలాలు అందుతాయి. ఎక్కడో ఒక స్కూల్ లో హిందీ టీచర్ సమస్య వస్తుంది. ఆ ఒక్క స్థానానికి ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేస్తే అందరికీ అవకాశం వస్తుందని నేడు కర్నూలు డిఇఓ శామ్యూల్ పాల్ ని కలిసి వివరిస్తూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. డీఈఓ స్పందిస్తూ ఈ విషయం కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించి అర్హులైన హిందీ టీచర్లకు బదిలీ ఫలాలు అందేలా చూస్తామని తెలిపారు.



# తెలుగు గంగా తూములు తెరిచిన పిసి చైర్మన్ సంజీవ్ కుమార్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జులై 16:**
తెలుగు గంగ సులూయిస్ (తూములు)తెరిచిన పిసి చైర్మన్ సంజీవ్ కుమార్ రెడ్డి ,తెలుగు గంగ ఈఈ దశరథ రామ్ రెడ్డి. గాజులపల్లి ఆర్ఎస్ దెగ్గర ఉన్న 14వ సులూయిస్ బుధవారం తెరిచిన ఛైర్మెన్ మరియూ అధికారులు. ఈ సందర్భంగా తెలుగు గంగ పిసి చైర్మన్ సంజీవ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సీడ్ బిల్డింగ్ కోసం తూమును తెరవడం జరిగిందని కూటమి ప్రభుత్వంలో ఒక నెల ముందే రైతులకు నీళ్లు అందిస్తున్నా ఘనత చంద్రబాబు నాయుడుదే నని అన్నారు. రైతులు బాగుండాలనేడే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయం అని ఆయన ఆదేశాల మేరకు గంగమ్మకు సారే ,చీరే సమర్పించి పూజ నిర్వహించి సులూయిస్ ఓపెన్ చేయడం జరిగిందన్నారు. బనకచర్లకు నీరు వచ్చేలా కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు కు రైతుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు, ఈఈ దశరథ రమిరెడ్డి మాట్లాడుతూ.. శ్రీశైలం, ఆళ్లగడ్డ ,నంద్యాల నియోజకవర్గంలోని 43,946 36 ఎకరాల ఆయకట్టుకు తెలుగంగ ద్వారా నిరందించడం జరుగుతుందని అన్నారు. తెలుగుగంగ 10 నుంచి 20 వ సులూయిస్ వరకు ఈ రోజు తెరటం జరిగిందని, ప్రతి రైతుకు చివరి ఆయకారకట్టు వరకు నీరు అందించే ప్రయత్నం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డీసీ క్రాంతికుమార్, డబ్ల్యూ ఏ ప్రెసిడెంట్ లు అశోక్ కుమార్ రెడ్డి,మహేశ్వర రెడ్డి, డి ఈ లు ఓబుల్ రెడ్డి,వేంకట రెడ్డి , సామెయిల్, ఏ ఈ లు రమేష్,కుమారి,టిసి మెంబెర్లు,రైతులు పాల్గొన్నారు

# కోర్టుల్లో పని చేసే మసాల్చిల దినసరి వేతనం పెంపు.!

**రోజువారి వేతనం రూ. 300 నుంచి రూ. 570 కి పెంపు.**

**నెలలో 26 రోజులకు వర్తింపు.**

**రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి.**



**ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 16:**
రాష్ట్రంలోని వివిధ కోర్టులలో దినసరి వేతనంతో పనిచేస్తున్న మసాల్చీల దినసరి వేతనాన్ని రూ.300 నుండి రూ.570కి పెంచినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టుల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడం, చిన్న చిన్న సహాయక పనులు చేసే వారు (మసాల్చిలు గా పిలువ బడుతున్నారు) దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వేతన సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించినట్లు మంత్రి తెలిపారు.ఇప్పటివరకు రోజుకు ఇస్తున్న రూ.300 వేతనాన్ని రూ.570 కి పెంచడమే కాకుండా వేతనాన్ని నెలలో 26 రోజుల వరకు వర్తింపచేస్తున్నట్లు న్యాయ శాఖ మంత్రి ఫరూక్ తెలిపారు. మసాల్చీలు ఇకనుండి నెలకు దాదాపు రూ.14,820 వరకు వేతనం పొందుతారని వెల్లడించారు. రోజువారి వేతనం చెల్లింపు సమస్యను పరిష్కరించి వేతనాన్ని పెంచి నెలలో 26 రోజులకు వర్తింపజేయడం పట్ల మసాల్చీలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు మసాల్చి లు ధన్యవాదాలు తెలిపారు.


# రాష్ట్రపతి భవన్‌లో కన్నప్ప ప్రదర్శన

న్యూఢిల్లీ,**జులై 16 ఆంధ్ర ప్రగతి :** మంచు విష్ణు హీరోగా తెరకెక్కిన భక్తి చిత్రం 'కన్నప్ప'. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఈ సినిమాని ప్రత్యేకంగా ప్రదర్శించారు. సినిమా చూసిన సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అధికారులు.. విష్ణు నటనను కొనియాడారు. ఈ స్పెషల్ షోపై చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. భక్తి కథ, సాంస్కృతిక ప్రాముఖ్యానికి దక్కిన ఈ గుర్తింపు గర్వకారణమని పేర్కొంది.శివ భక్తుడు కన్నప్ప జీవితాధారంగా రూపొందిన ఈ సినిమా జూన్ 27న బాక్సాఫీసు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. విష్ణు నటన, ఎమోషన్స్, క్లైమాక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రుద్రగా ప్రభాస్, శివపార్వతులుగా అక్షయ్‌కుమార్- కాజల్, కిరాతుడిగా మోహన్‌లాల్ అలరించారు. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకుడు.

# మానవ అక్రమ రవాణా గుట్టురట్టు

**మోసపోయిన 85 మంది అమయకులకు విముక్తి**

**విశాఖ సీపీ శంకబ్రత బాగ్చి వివరణ**



విశాఖపట్నం,**జులై 16 ఆంధ్ర ప్రగతి :** మానవ అక్రమ రవాణాను అడ్డుకున్న విశాఖ పోలీసులు పలవురిని అరెస్ట్ చేశారు. గతకొంతకాలంగా ఈ రవాణా జరుగుతోందన్న సమాచారం మేరకు నిఘా వేసి పట్టుకున్నారు. ఈక్రమంలో పలువురిని విశాఖ పోలీసులు అరెస్టు చేశారు. కాంబోడియా, మయన్మార్, థాయ్‌లాండ్, లావోస్ వంటి దక్షిణాసియా దేశాలకు యువతీయువకులను తరలిస్తున్న ముఠాలు, సైబర్ నేరాల కేంద్రాలపై విశాఖ సీపీ శంకబ్రత బాగ్చి చొరవతో ఉక్కుపాదం మోపారు. ఉద్యోగం పేరుతో నిరుద్యోగుల్ని విదేశాలకు అక్రమ రవాణా చేస్తోన్న పలువురిని అరెస్టు చేశామని, వారి చేతుల్లో మోసపోయిన 85 మంది అమాయకుల్ని స్వదేశానికి సురక్షితంగా రప్పించామని సీపీ తెలిపారు. కొందరు ఏజెంట్లు- డేటా ఎంట్రీ ఉద్యోగం, రూ.లక్షల్లో జీతం అంటూ ఆశచూపి, ఆకర్షణీయమైన ప్రకటనలతో యువతను మోసం చేసి ఉచ్చులో పడేస్తున్నాయి. నిరుద్యోగ యువతను నమ్మిస్తూ విదేశాల్లోని చైనా ఆధారిత సైబర్ స్కామ్ కంపెనీల్లో నేరాలు చేయించడానికి తరలిస్తున్నారు. ఈ ఘటనల్లో 9 కేసుల్లో 22 మందిని అరెస్టు చేశారు. ఈనెల 14న కాంబోడియాకు నలుగురు యువతీయువకులను డేటా ఎంట్రీ- జాబ్ పేరుతో పంపించడానికి ప్రయత్నించిన గాజువాకకి చెందిన ఏజెంట్ సురేశ్, ఆదిలక్ష్మి అలియాస్ అనుని విశాఖపట్నం ఎయిర్‌పోర్టు వద్ద అరెస్ట్ చేశారు. సురేశ్ ఇదివరకే కాంబోడియాకు వెళ్లి అక్కడ చైనా స్కామ్ కంపెనీలో పనిచేశాడు. అక్కడ విజయ్‌కుమార్ అలియాస్ సన్నీతో పరిచయం పెంచుకొని ఇటీ-వల భారత్‌కు వచ్చి.. కాంబోడియాలోని సైబర్‌స్కామ్ కంపెనీకి ఏజెంట్‌గా మారాడు. ఇప్పటి వరకు 12 మందిని పంపించినట్లు- విచారణలో తేలింది. కాంబోడియా, మయన్మార్‌కు వెళ్లి చిక్కుకున్న 85 మందిని విశాఖకు రప్పించాని సిపి తెలిపారు. మిగతా బాధితులను కూడా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. అనధికారిక ఏజెంట్లను నమ్మి ప్రజలు మోసపోవద్దని సీపీ తెలిపారు.

# గ్రామీణ వైద్యుల గుర్తింపు కోసం కృషి చేస్తాం.!

.... మాజీ ఎమ్మెల్సీ టి.డి జనార్ధన్, మంత్రి భరత్.






**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా 16:** కర్నూలు నగరంలోని బిర్లా గేట్ పక్కన ఉన్న లక్ష్మీ కళ్యాణం మండపము నందు ఉమ్మడి కర్నూలు జిల్లా (కర్నూలు, నంద్యాల) గ్రామీణ వైద్యుల మహాసభ డా.కేజీ గోవిందరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగిందని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ టి.డి జనార్ధన్ , మంత్రివర్యులు టి.జి భరత్, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తీపాటి నాగరాజు, పత్తికొండ శాసనసభ్యులు శాంబాబు, పాణ్యం శాసనసభ్యులు గౌరుచరిత, గుడివాడ మాజీ మేయర్ వరప్రసాదు ముఖ్య అతిథులుగా పాల్గొనగా గామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాధాకృష్ణ, సెక్రెటరీ ఎం ఎన్ రాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దస్తగిరి పర్ల, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు విబిటి రాజు, బల్లా శ్రీనివాస్ , గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా సెక్రెటరీ ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి రఘునాథరెడ్డి, జిల్లా నాయకులు నరసింహ, ఉస్మాను, నంద్యాల జిల్లా నాయకులు సంయుక్త కార్యదర్శి నాగేశ్వరావు , సెక్రెటరీ సురేష్ బాబు, కోశాధికారి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముఖ్య అతిథి జనార్దన్ మాట్లాడుతూ ఈరోజు గ్రామాల్లో గ్రామీణ వైద్యుల సేవలు చాలా ఉపయోగపడుతున్నాయని వారి సేవలు వినియోగించుకునేలా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తానని తెలియజేశారు.

రాష్ట్ర మంత్రి టి జీ .భరత్ మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ ప్రజలకు గ్రామీణ వైద్యులపైన అపారమైన నమ్మకం ఉంటుందని మీ సేవలు కచ్చితంగా ప్రభుత్వం వినియోగించుకునేలా మా వంతుగా సహకరిస్తామని తెలిపారు.ఎమ్మెల్యే శ్యాం బాబు, గౌరు చరితలు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంలో గ్రామీణ వైద్యుల గురించి మాకు చక్కటి అవగాహన ఉందని అవకాశాన్ని బట్టి అసెంబ్లీలో కూడా మీ యొక్క సేవలను ప్రస్తావిస్తూ మీ గుర్తింపుకి మా వంతుగా కచ్చితంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. డాక్టర్ గోవింద రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స చేస్తూ పేద ప్రజలకు సేవ చేస్తున్నారని, ఒక ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోనే దాదాపు 60 వేలకు పైగా గ్రామీణ వైద్యులు ఉన్నారని అవసరమైతే దేశావ్యప్తముగా ఉన్న ఆర్ యం పి ల సమస్యల పరిష్కార సాధనకు సహకరిస్తామని సభాముఖంగా తెలిపారు.

# నిమిష కేసులో కొత్త మలుపు

## బ్లడ్‌మనీకి అంగీకించేది లేదన్న మృతుడి సోదరుడు

## న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడి

## ఆమెకు శిక్ష పడాల్సిందేనని డిమాండ్



**న్యూఢిల్లీ,జూలై 16 ఆంధ్ర ప్రగతి :** యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని.. చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. తాము ఎలాంటి బ్లడ్ మనీని అంగీకరించమన్నారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. ఈ వాయిదాను మేం ఊహించలేదు. మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడి చేసినా మేం మా అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. న్యాయం అని పోస్ట్ చేశారు. యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటు-ంబం నిందితులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటు-ంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటు-ంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కో) క్షమాధనం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఇక నిమిషకు బతికే అవకాశాలు లేవని ఆందోళన వ్యక్తం అవుతోంది.

# ఖేలో ఇండియా నిధులివ్వండి

## కేంద్రమంత్రికి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి



**న్యూఢిల్లీ,జూలై 16 ఆంధ్ర ప్రగతి :** ఖేలో ఇండియా నిధులివ్వాలంటూ .... కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ఎపి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగింది. బుధవారం కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయను రామ్మోహన్ నాయుడుతో కలసి చంద్రబాబు కలిశారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు-కు సహకరించాలని కోరారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణ హబ్ ఏర్పాటు-కు అవకాశం ఉందని, కృష్ణా నదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాల ఏర్పాటు-కు అవకాశాలున్నాయని, తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలో ఖేలో ఇండియా కింద నిధులిచ్చి మౌలిక సదుపాయాలను కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

---------

# తిరుమలలో ఘనంగా ఆణివార ఆస్థానం

## సర్వభూపాల వాహనంపై మలయప్పస్వామి వేంచేపు



**తిరుమలజూలై 16 ఆంధ్ర ప్రగతి :** : తిరుమలలో ఆణివార ఆస్థానం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మలయప్పస్వామి వారు ఉభయదేవేరులతో సర్వభూపాల వాహనంపై వేంచేశారు. మరో పల్లకిలో సర్వ సైన్యాధ్యక్షుడు విష్వక్సేనులు దక్షిణ అభిముఖంగా వేంచేశారు. ఉత్సవ మూర్తులతో పాటు-మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. జీయర్లు ఊరేగింపుగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం పుష్పపల్లకి వాహనంపై మలయప్పస్వామి ఊరేగనున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు. పూర్వం ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుంచి తితిదే వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. తితిదే ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి-ఏప్రిల్ నెలలకు మార్చారు. ఇకపోతే తిరుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం ప్రారంభించారు. సంవత్సరంలో నాలుగుసార్లు అనగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలు కొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు-, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంచేశారు

## చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళు

# ఆయకట్టుకు నీళ్లివ్వకుండా రాజకీయాలు

## ఎంపి వైఎస్ అవినాశ్ రెడ్డి విమర్శలు



**కడప,జూలై 16 ఆంధ్ర ప్రగతి :** చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళు ఉన్న ఆయకట్టు- చెరువులకు నీళ్లు వదలడం లేదని, దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని కడప పార్లమెంటు- సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారంపులివెందుల ఆర్డిఓ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి, భూమయ్యగారిపల్లి చెరువులకు నీళ్ళ వదలమని అధికారులను అడిగితే మోటర్లు పనిచేయలేదని ఒకసారి, ట్రాన్స్ఫర్లు పని చేయలేదని మరోసారి సాకులు చెబుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'మరమ్మతులు మేము చేపిస్తామంటే చేయనివ్వరు, వాళ్లు చేయరు' అని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పులివెందులను హార్టికల్చర్ హబ్ అని చెప్తున్నా అధికారులు మాత్రం చెరువులకు నీళ్లు వదలడం లేదన్నారు. రైతులు సాగునీరు కోసం బోర్లు వేసుకుని లక్షల రూపాయలు ఖర్చు పెట్టు-కుంటు-న్నారన్నారు. ఇప్పటి-కై-నా అధికారులు నిద్ర మేల్కొని చెరువులకు నీళ్లు నింపాలని ఆయన కోరారు. ఇరిగేషన్ కార్యాలయనికి వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడారు. అలాగే పులివెందుల మున్సిపాలిటీ- పరిధిలో హౌసింగ్ నిర్మాణ పనులపై డిఇ వాసుదేవ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ కిషోర్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ నాయకులు గంగాధర్ రెడ్డి, బలరామిరెడ్డి, సాంబశివారెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో రెండోరోజు బిజీగా సిఎం చంద్రబాబు

## ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ -సాస్కి పథకం కింద అదనంగా 10వేల కోట్లు అభ్యర్థన


## అమరావతిలో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు -కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయకు వినతి



**న్యూఢిల్లీ,జూలై 16 ఆంధ్ర ప్రగతి :** రెండు రోజులుగా ఢిల్లీలో ఉన్న సిఎం చంద్రబాబు కేంద్రమంత్రులను కలుస్తున్నారు. ఈ క్రమంలో ఆర్థికమంత్రినిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రాల మూలధన పెట్టుబడులకు అందించే ఆర్థిక సాయం పథకం సాస్కి కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. బుధవారం రెండో రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రం అందించారు. 16వ ఆర్థిక సంఘానికి రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. విభజన కారణంగా రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక వనరుల లోటును ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి నిర్మాణానికి మొత్తం రూ.79,280 కోట్ల నిధులు అవసరం కాగా, ప్రస్తుతం రూ.44,351 కోట్ల విలువైన పనులు ప్రారంభించామని నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వీటికి సంబంధించి ఇప్పటికే రూ.26,000 కోట్ల నిధులు సమీకరించనట్టు- వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి ఇంకా నిధుల అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు. అమరావతికి రెండో విడతగా ఇచ్చే నిధులను గ్రాంటు రూపంలో ఇవ్వాలని కోరారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న కేంద్రానికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. సిఎం వెంట రామ్మోహన్ నాయుడుతో పాటు పలువురు ఎంపిలు, మంత్రులు ఉన్నారు. ఉదయం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణా హబ్ ఏర్పాటు- చేసేందుకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణానదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు- చేసేందుకు విస్తృత అవకాశాలున్నాయని భేటీలో సీఎం వివరించారు. క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రతిపాదనల్ని మంత్రిత్వశాఖకు పంపినట్టు సీఎం కేంద్రమంత్రికి తెలిపారు. నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడలలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు- వెల్లడించారు. తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి రూ. 27 కోట్లు-, గుంటూరు బీఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు-కు రూ.170 కోట్లు-, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ.341 కోట్లు- మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు అదనంగా ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయాలని అన్నారు. రాయలసీమలోని తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రం ఏర్పాటు-ను పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. 2024-29 స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఏపీలో స్పోర్ట్స్ ఎకో సిస్టం అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు- సీఎం వెల్లడించారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ 2025ను ఏపీలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంపై కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియచేశారు. విజయవాడ, విశాఖ తదితర నగరాల్లో అత్యుత్తమ క్రీడా వేదికలపై వీటిని నిర్వహిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నిర్వహణకు రూ.25 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 17 జులై 2025

# బ్రిటన్ కింగ్‌తో టీమ్ఇండియా ఫొటోషూట్



టీమ్ఇండియా పురుషుల, మహిళల క్రికెట్ జట్లు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్నాయి. పురుషుల జట్టు ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ ఆడుతుండగా, మహిళల టీమ్ ఆతిథ్య జట్టుతో వైట్ బాల్ సిరీస్‌లో తలపడుతోంది. అయితే ఈ గ్యాప్‌లో పురుష, మహిళల జట్లు మంగళవారం లండన్‌లోని సెయింట్ జేమ్స్ ప్యాలెస్‌లో కింగ్ చార్లెస్ %×××%ను మర్యాదపూర్వకంగా కలిశాయి.ఆయనతో కలిసి రెండు జట్లు, మేనేజ్‌మెంట్ ఫొటో దిగారు. ఈ ఫ్రేమ్‌లో ఆటగాళ్లతోపాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, రాజీవ్ శుక్లా ఉన్నారు. అనంతరం కింగ్ చార్లెస్ ప్లేయర్లతో సరదాగా కాసేపు ముచ్చటించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.కాగా పురుషుల పర్యటనలో ఇప్పటికే మూడు టెస్టులు పూర్తయ్యాయి. తొలి, మూడో మ్యాచ్‌ల్లో ఇంగ్లాండ్ నెగ్గగా, ఎడ్జ్‌బాస్టన్‌లో టీమ్ఇండియా విజయం సాధించింది. దీంతో ప్రస్తుతం ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ జూలై 23- 27 మధ్యలో జరగనుంది. ఈ టెస్టుకు మాంచెస్టర్ ఓల్డ్ టఫోర్డ్ వేదిక కానుంది. ఈ సిరీస్‌లో టీమ్ఇండియా సజీవంగా ఉండాలంటే నాలుగో టెస్టు నెగ్గాల్సిందే. అప్పుడే భారత్ సిరీస్‌పై ఆశలతో ఐదో టెస్టుకు వెళ్తుంది. ఇక హెడింగ్లీ వేదికగా జరిగిన తొలి టెస్టులో బ్యాటింగ్ అద్భుతంగా ఉన్నప్పటికీ, బౌలింగ్‌లో విఫలమై మ్యాచ్ ఓడింది. తాజాగా లార్డ్స్ టెస్టులో సూపర్‌గా ఆడింది. ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసినప్పటికీ ఓటమి ఎదురైంది. 193 పరుగుల ఛేదనలో జడేజా (61) పోరాడినప్పటికీ ఓటమి తప్పలేదు!మహిళల క్రికెట్ జట్టు అదరగొట్టింది. ఈ పర్యటనలో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ దక్కించుకుంది. ఈ సిరీస్‌ను భారత్ మహిళల 3-2తో విజయం సాధించారు. కాగా, టీమ్ఇండియా ఉమెన్స్ జట్టు ఇంగ్లాండ్ గడ్డపై టీ20 సిరీస్ నెగ్గడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ఆడాల్సి ఉంది. బుధవారం ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఇందులో మూడు వన్డేలు ఆడాల్సి ఉంది. టీ20 సిరీస్ నెగ్గిన జోష్‌లో వన్డే సిరీస్‌నూ పట్టేయాలని టీమ్ఇండియా అభిమానులు ఆశిస్తున్నారు.

# టాపార్డర్ వైఫల్యంతోనే టీమిండియా ఓటమి

## మాజీ కెప్టెన్ సౌరవ్ గూంగూలీ



టాపార్డర్ వైఫల్యంతోనే ఇంగ్లండ్‌తో మూడో టెస్ట్‌లో టీమిండియా ఓటమిపాలైందని మాజీ కెప్టెన్ సౌరవ్ గూంగూలీ అన్నాడు. రవీంద్ర జడేజా అద్భుత ప్రదర్శన కనబర్చినప్పుడు టాపార్డర్‌కు ఏమైందని ప్రశ్నించాడు. ఒక్క బ్యాటర్ మెరుగ్గా రాణించినా ఫలితం మరోలా ఉండేదని చెప్పాడు. భారత బ్యాటర్ల వైఫల్యం తీవ్ర నిరాశకు గురి చేసిందని అసహనం వ్యక్తం చేశాడు.ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టెయిలెండర్స్ సాయంతో ఆఖరి వరకు రవీంద్ర జడేజా చేసిన పోరాటం వృథా అయ్యింది. ఓ దశలో భారత్ గెలిచేలా కనిపించింది. కానీ హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్ చివరి వికెట్‌గా వెనుదిరగడంతో భారత ఓటమి లాంఛనమైంది. షోయబ్ బషీర్ వేసిన బంతి సిరాజ్ బాగానే డిఫెన్స్ చేసినా.. అయితే జడేజా పోరాటం బాగానే ఉన్నా.. టాపార్డర్, మిడిలార్డర్ బ్యాటర్లకు ఏమైందని సౌరవ్ గంగూలీ ప్రశ్నించాడు.'భారత ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది. ఈ సిరీస్‌లో భారత్ బ్యాటింగ్ చేసిన తీరు చూస్తే.. ఈ 193 పరుగుల లక్ష్యాన్ని సునాయసంగా చేధించాల్సింది. జడేజా ఒంటరి పోరాటం చూసి భారత బ్యాటర్లు కచ్చితంగా నిరాశకు గురై ఉంటారు. ఎందుకంటే ఈ సిరీస్‌లో 2-1తో ఇంగ్లండ్‌పై ఆధిక్యం సాధించేందుకు ఇదో సువర్ణవకాశం. ముఖ్యంగా తమ సామర్థ్యానికి తగ్గట్లు ఆడలేదనే విషయాన్ని గ్రహించి భారత ఆటగాళ్లు మరింత బాధపడి ఉండొచ్చని నేను అనుకుంటున్నాను. టాపార్డర్ బ్యాటర్లలో ఒక్కరు రాణించినా ఈ మ్యాచ్‌లో భారత్ గెలిచేది.జడేజా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. అతను ఇలా బ్యాటింగ్ చేస్తున్నంత కాలం తన కెరీర్‌ను కొనసాగిస్తాడు. అతను చాలా కాలంగా జట్టులో ఉన్నాడు. దాదాపు 80 టెస్ట్‌లు, 200కి పైగా వన్డేలు ఆడాడు.




# బరిలో అర్జున్ ప్రజ్ఞానంద

## ఫ్రీస్టయిల్ చెస్ గ్రాండ్‌స్లామ్ నేటినుంచి

లాస్ వెగాస్ (యూఎస్ఏ): తెలుగు గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేసి, తమిళ స్టార్ ప్రజ్ఞానంద, విదిత్ గుజరాతి.. బుధవారం నుంచి జరిగే లాస్ వెగాస్ ఫ్రీస్టయిల్ చెస్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో పోటీపడుతున్నారు. ఈ మెగా టోర్నీలో ప్రపంచ చాంపియన్ గుకేశ్ ఆడడం లేదు. టోర్నీలో మొత్తం 16 మంది క్రీడాకారులు రెండు గ్రూపులుగా విడిపోయి తలపడనున్నారు. వైట్ గ్రూప్‌లో కార్ల్‌సన్, ప్రజ్ఞానంద ఉండగా, బ్లాక్ గ్రూప్ నుంచి అర్జున్, విదిత్ బరిలో ఉన్నారు. ప్రతి గ్రూప్‌లో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన ఆటగాళ్లు క్వార్టర్స్‌కు చేరతారు. ఈనెల 21న ఫైనల్ జరగనుంది. టోర్నీ విజేతకు రూ. 1.71 కోట్లు ప్రైజ్‌మనీగా దక్కనుంది.



# సింధు తొలి రౌండ్లోనే..

## జపాన్ ఓపెన్‌లో భారత స్టార్ పరాజయం

## సాత్విక్ జోడీ, లక్ష్య, అనుపమ ముందంజ

టోక్యో: భారత స్టార్ పీవీ సింధు జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ ఆరంభ రౌండ్లోనే పరాజయం పాలైంది. కొరియా షట్లర్ సిమ్ యు జిన్‌తో బుధవారం జరిగిన పోరులో మాజీ ప్రపంచ చాంపియన్ సింధు 15-21, 14-21తో చిత్తయింది. ఇలా.. తొలి రౌండ్లోనే ఓడడం ఈ ఏడాదిలో సింధుకిది ఐదోసారి కావడం గమనార్హం. మిగతా భారత అమ్మాయిల్లో అనుపమ ఉపాధ్యాయ 21-15, 18-21, 21-18తో సహచర షట్లర్ రక్షితపై నెగ్గగా, ఉన్నతి హుడా 8-21, 12-21తో పోర్న్ చోచువాంగ్ (థాయ్‌లాండ్) చేతిలో ఓటమి పాలైంది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్ 21-11, 21-18తో వాంగ్ జెంగ్ (చైనా)ను ఓడించి రెండో రౌండ్ చేరాడు. డబుల్స్‌లో ప్రపంచ 15వ ర్యాంక్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టి 21-18, 21-10తో కొరియా జంట కాంగ్ మిన్/కిమ్ డోంగ్‌ను చిత్తుచేసి టోర్నీలో శుభారంభం చేసింది. డబుల్స్‌లో హరిహరణ్/రూబన్ కుమార్ జోడీ, మహిళల డబుల్స్‌లో కవిప్రియ/సిమ్రన్ ద్వయం ప్రత్యర్థుల చేతిలో ఓడి ఆదిలోనే ఇంటిబాట పట్టారు.

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ




టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఇప్పటికే టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చినా, తాజాగా ఐసీసీ విడుదల చేసిన ర్యాంకింగ్స్?లో సత్తా చాటాడు. ఐసీసీ ఆల్?టైమ్ టీ20 ర్యాంకింగ్స్?ను బుధవారం అప్డేట్ చేసింది. విరాట్? టీ20 రేటింగ్స్?ను ఐసీసీ 897 రేటింగ్ పాయింట్స్ నుంచి 909కి పెంచింది. దీంతో విరాట్ అరుదైన ఘనత సాధించాడు.విరాట్ కెరీర్?లో టెస్టుల్లో 937, వన్డేల్లో 911 అత్యుత్తమ రేటింగ్స్. తాజాగా టీ 20 ఫార్మాట్?లోనూ 900 మార్క్ క్రాస్ అయ్యాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్??లో మూడు ఫార్మాట్?లోనూ 900ం రేటింగ్స్ సాధించిన భారత ఏకైక ప్లేయర్?గా విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఇక ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ ప్లేయర్ డేవిడ్ మలన్ 919 రేటింగ్ పాయింట్లతో టాప్?లో కొనసాగుతున్నాడు. ఆ తర్వాత స్థానాల్లో 909 రేటింగ్స్?తో విరాట్, సూర్యకుమార్ యాదవ్ ఉన్నారు. కాగా, 2024 వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్?కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కెరీర్?లో 125 టీ20 మ్యాచ్?ల్లో 137.04 స్ట్రైక్‌రేట్‌తో 4,188 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే విరాట్ గతంలో 2017, 2018లో ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికయ్యాడు.ఇక ఐసీసీ బుధవారం రిలీజ్ చేసిన తాజా ర్యాంకింగ్స్?లో ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ (888) మళ్లీ టాప్ ప్లేస్?కు చేరుకున్నాడు. టీమ్ఇండియా యంగ్ ప్లేయర్లు యశస్వి జైస్వాల్ (801 రేటింగ్స్) ఒక స్థానం కోల్పోయి ఐదో ప్లేస్?లో కొనసాగుతున్నాడు. పంత్ (779 రేటింగ్స్) 8వ, కెప్టెన్ శుభ్?మన్ గిల్ (765 రేటింగ్స్) 9వ ప్లేస్?ల్లో ఉన్నారు. మరోవైపు, బౌలింగ్ విభాగంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 901 రేటింగ్స్?తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న కగిసో రబాడ (851 రేటింగ్స్) బుమ్రాకు మధ్య 50 పాయింట్ల తేడా ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన పింక్ బాల్ టెస్టులో హ్యాట్రిక్ సహా ఆరు వికెట్లు తీసిన ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఆరు స్థానాలు ఎగబాకాడు. ఈ క్రమంలో బోలాండ్ ఆరో స్థానంలో నిలిచి కెరీర్‌లో బెస్ట్ ర్యాంకు అందుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లు పాట్ కమిన్స్ (3వ), హేజిల్‌వుడ్ (4వ), నాథన్ లైయన్ (8వ), మిచెల్ స్టార్క్ (10వ) స్థానాల్లో కొనసాగుతున్నారు.

# ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆసీస్ బౌలర్ల హవా!




ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు అభిమానులకు ఇది నిజంగా పండుగ లాంటి వార్త! ఐసీసీ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్ టాప్ 10లో ఏకంగా ఐదుగురు ఆస్ట్రేలియా బౌలర్లు చోటు దక్కించుకున్నారు. ఇది టెస్ట్ క్రికెట్‌లో ఆ జట్టుకున్న పట్టుకు నిదర్శనం. ప్రపంచ క్రికెట్‌లో ఆస్ట్రేలియా బౌలింగ్ దళం తిరుగులేని శక్తిగా నిరూపించుకుంది. ఐసీసీ తాజాగా విడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్ 10లో సగం మంది ఆసీస్ బౌలర్లు ఉండటం విశేషం.కెప్టెన్ పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, స్కాట్ బోలాండ్, నాథన్ లైయన్, మిచెల్ స్టార్క్... ఈ ఐదుగురు బౌలర్లు టెస్ట్ క్రికెట్‌లో తమదైన ముద్ర వేసి, ర్యాంకింగ్స్‌లో సత్తా చాటారు. కమిన్స్ 3వ స్థానంలో నిలవగా, అతడి పేస్ భాగస్వామి జోష్ హేజిల్‌వుడ్ 4వ స్థానంలో ఉన్నాడు. ఆసీస్ బౌలింగ్ దళానికి కొత్త బలం చేకూర్చిన స్కాట్ బోలాండ్ 6వ స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా టెస్ట్ చరిత్రలోనే అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకడైన నాథన్ లైయన్ 8వ స్థానంలో నిలవగా, ఎడమచేతి వాటం పేసర్ మిచెల్ స్టార్క్ 10వ ర్యాంకులో ఉన్నాడు.ఈ ఐదుగురు బౌలర్లు విభిన్నమైన నైపుణ్యాలు కలిగినవారు కావడంతో, ఆస్ట్రేలియా ఏ పిచ్‌పై, ఏ పరిస్థితుల్లోనైనా ప్రత్యర్థులను కట్టడి చేయగల సత్తా చాటుతోంది. వారి నిలకడైన ప్రదర్శన, వికెట్లు తీసే సామర్థ్యం ఆస్ట్రేలియాను టెస్ట్ క్రికెట్‌లో అగ్రస్థానంలో నిలపడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

తాజాగా వెస్టిండీస్ తో ముగిసిన మూడు టెస్టుల సిరీస్ లో ఆసీస్ 3-0తో తిరుగులేని విజయం సాధించింది. ముఖ్యంగా, చివరి టెస్టులో విండీస్ 204 పరుగుల లక్ష్యఛేదనకు దిగగా, ఆ జట్టును 27 పరుగులకు ఆలౌట్ చేయడం ఆసీస్ బౌలర్ల పదునుకు నిదర్శనంలా నిలిచింది.ఇక, ఈ ఐసీసీ టెస్ట్ బౌలర్ల జాబితాలో టీమిండియా పేస్ గుర్రం జస్ ప్రీత్ బుమ్రా నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడా ఉన్నాడు.


# 'వార్ 2' కొత్త పోస్టర్ షేర్ చేసిన తారక్




బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న భారీ స్పై థ్రిల్లర్ 'వార్ 2'. ఈ మూవీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2019లో హృతిక్ నటించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'వార్'కి ఇది సీక్వెల్‌గా వస్తున్న విషయం తెలిసిందే.

ఈ సినిమాలో హృతిక్ మరోసారి రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించనున్నారు. తారక్ ఈ ఫ్రాంచైజీలో ప్రతినాయకుడి పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఆగష్టు 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్ మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఈ సినిమా విడుదలకు ఇంకా 30 రోజులే ఉందని తెలుపుతూ.. చిత్రం బృందం కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేసింది. తాజాగా ఈ పోస్టర్‌ను 'ఎక్స్' వేదికగా తారక్ షేర్ చేశారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. యశ్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

## పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందిన కియారా-సిద్ధార్థ్



బాలీవుడ్ నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా, నటి కియారా అద్వాణీలకు తల్లిదండ్రులుగా ప్రమోషన్ వచ్చింది. కియారా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ఈ జంట సోషల్‌మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ముంబై రిలయన్స్ ఆస్పత్రిలో కియారా ప్రసవించింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా సెలబ్రిటీలు, అభిమానులు వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు 2025 ఫిబ్రవరిలో ఈ జంట ప్రకటించారు. 2021లో విడుదలైన 'షేర్షా' అనే చిత్రంలో సిద్ధార్థ్, కియారా కలిసి నటించారు. ఆ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయమే ప్రేమకు, ఆ తర్వాత పెళ్లికి దారి తీసింది.'కాఫీ విత్ కరణ్' సీజన్ 8లో కియారా తన ప్రేమ కథను పంచుకుంది. ఇటలీలో సిద్ధార్థ్ తనకు ప్రపోజ్ చేశాడని తెలిపింది. దీంతో 2023, ఫిబ్రవరి 7న వీరి వివాహం జరిగింది. ఇక సినిమాల విషయానికొస్తే.. కియారా త్వరలో ఎన్టిఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న 'వార్-2' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ఆగష్టు 14న విడుదల కానుంది. సిద్ధార్థ్, జాన్వీ కపూర్‌తో కలిసి 'పరమ్ సుందరి' అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు అరునాబ్ కుమార్ దర్శకత్వంలో 'వివాన్: ది ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్'లో సిద్ధార్థ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు.

# విద్యా వ్యవస్థను మార్చిన సినిమా.. ప్రభుత్వాల్లో కదలిక





సినిమా ఇండస్ట్రీ సమాజంలో ఎంతో కొంత మార్పును తీసుకు వస్తుంది. హీరోల పాత్రల ప్రభావం యూత్ పై ఎక్కువగా ఉంటుంది. చాలా మంది కుర్రాళ్లు సినిమాల్లోని హీరోల పాత్రలను ఆదర్శంగా తీసుకుని మంచి పనులు లేదా చెడు పనులు చేయడం మనం చూస్తూ ఉంటాం. అయితే ప్రభుత్వాలు, వ్యవస్థలు సినిమాలను ఆదర్శంగా తీసుకోవడం ఎక్కడా జరగలేదు. సినిమాల్లో వచ్చే సన్నివేశాలను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్న సందర్భం ఎక్కడా లేదు. అయితే గత ఏడాది చివర్లో వచ్చిన ఒక మలయాళ సినిమా మొత్తం ప్రభుత్వ విధానాలను మార్చేస్తుంది. వందల ఏళ్లుగా ఉన్న విద్యా వ్యవస్థ తీరును మార్చేసింది. మలయాళ సినిమా 'స్థానార్థి శ్రీకుట్టన్' అనే సినిమా పాఠశాల విద్య గురించి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎలా ఉంటారు అనే విషయాన్ని చూపిస్తూ సినిమా కథ సాగుతుంది. నలుగురు అల్లరి పిల్లల గురించి ఈ సినిమా కథ. వారిని సక్రమమైన మార్గంలో పెట్టే కథాంశంతో ఆ సినిమా సాగింది. శ్రీకుట్టన్ హీరోగా నటించిన ఈ సినిమాకు వినేష్ విశ్వనాథ్ దర్శకత్వం వహించాడు. పీఎస్ జయహరి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో బ్యాక్ బేంచ్ సిస్టంను తొలగించాలని చక్కని స్క్రీన్‌ప్లేతో చెప్పడం జరిగింది. బ్యాక్ బెంచ్‌ల్లో ఉన్న విద్యార్థులు తమ యొక్క ప్రతిభను చూపించడం లేదు. బ్యాక్ బెంచర్స్ అంటే చదువురాని వారు అనే అభిప్రాయం పడిపోయింది. ఆ విషయాన్ని హైలైట్‌గా చేస్తూ ఆ సినిమాను చేయడం జరిగింది. గత ఏడాది చివర్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన స్థానార్థి శ్రీకుట్టన్ సినిమా కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునేలా చేసింది. క్లాస్ రూంలో బెంచ్‌లు ఇకపై యూ ఆకారంలో ఉండేలా నిర్ణయం తీసుకుంది. బ్యాక్ బెంచ్ అనేది లేకుండా స్కూల్స్ ని అన్ని క్లాస్‌ల్లో బెంచ్‌ల ఏర్పాటును కేరళ ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఇప్పటికే చాలా స్కూల్స్ లో బ్యాక్ బెంచ్ లు లేకుండా చేసింది. కేరళలో ఇలాంటి విద్యా వ్యవస్థ మార్పులు చాలా స్పీడ్‌గా జరుగుతున్నాయి. అయితే ఇప్పుడు ఈ మార్పు తెలుగు రాష్ట్రాల్లోనూ వచ్చే అవకాశం కనిపిస్తుంది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన గొప్ప నిర్ణయం తీసుకుని బ్యాక్ బెంచ్‌లు లేకుండా చేశారు. ఇటీవల కలెక్టర్ దాసరి హరి చందన సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లిలోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. ఆ సమయంలో తరగతి గదిలో బ్యాక్ బెంచ్ లు లేకుండా చూడాలని సూచించారు. ఇంకా పలు రకాల సూచనలు స్కూల్ ప్రిన్స్‌పల్‌కి ఆమె చేశారు. అందులో ప్రధానంగా క్లాస్‌లోని బెంచ్‌లు ఒకదాని వెనుక ఒకటి కాకుండా సమాంతరంగా టీచర్‌కి అన్ని సమ దూరంలో ఉండేవిధంగా ప్లాన్ చేశారు. ఈ వ్యవస్థ వల్ల పిల్లల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, బ్యాక్ బెంచర్స్ అనే ఆలోచన తగ్గుతుందని, ముందు బెంచ్ పిల్లలతో సమానంగా తాము ఉన్నామని వారు అనుకుంటారు. తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి విద్యాలో ముందుకు సాగుతారని విశ్లేషకులు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని స్కూల్స్‌లోనూ ఈ బ్యాక్ బెంచ్ అనేది లేకుండా చేయాల్సిన అవసరం ఉందని విద్యా వేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఆకాశవాణితో పాన్ ఇండియా స్టార్!



'కాంతార'తో కన్నడ స్టార్ రిషబ్ శెట్టి తనని తానే పాన్ ఇండియా స్టార్ గా ఆవిష్కరించుకున్నాడు. ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయిన ఆసినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. స్వీయా దర్శకత్వంలో తెరకెక్కించి తొలి సినిమాతోనే టాలీవుడ్ లో పెద్ద స్టార్గా ఎదిగాడు. ఇప్పుడతడితో బడా నిర్మాణ సంస్థలే సినిమాలు నిర్మిస్తున్నాయి. కాంతార చాప్టర్ వన్‌కోసం హెూంబలే ఫిల్మ్స్ 200 కోట్లు ఖర్చు చేస్తుందంటే రిషబ్ శెట్టిని వాళ్లెంతగా నమ్మారు ? అన్నది అద్దం పడుతుంది. అలాగే హనుమాన్‌సీక్వెల్ గా రూపొందుతున్న జైహనుమాన్‌లో నటిస్తున్నాడు. ఎంతో మంది నటులు ఉన్న ప్రశాంత్ వర్మ ఏరి కోరి మరీ రిషబెట్ శెట్టిని తీసుకున్నాడు. అలాగే బాలీవుడ్ లో ఛత్రపతి శివాజీ మహరాజ్ స్టోరీని రిషబ్ శెట్టి తెరకెక్కిస్తున్నాడు. ఇవన్నీ ఎలా సాధ్యమవుతున్నాయంటే? కేవలం అతడిలో ఉన్న ప్రతిభతోనే అన్నది సుస్పష్టం. స్టోరీలు..పాత్రల పరంగా రిషబ్ శెట్టి థింకింగ్ ప్రోసస్ యూనిక్ గా ఉంటుంది.రొటీన్ సినిమాలు...రెగ్యులర్ కమర్షియల్ చిత్రాలకు భిన్నంగా ప్రయత్నించం అతడు ప్రత్యేకత. అందుకే అతడిని నమ్మి నిర్మాతలు వందల కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. సాధారణంగా పెద్ద స్టార్ అయితే తప్ప ఇంత మొత్తంలో ఇన్వెస్ట్ చేయరు. కానీ రిషబ్ శెట్టి మల్టీ ట్యాలెంటెడ్ పర్సనాల్టీ. నటనతో పాటు డైరెక్షన్ చేస్తాడు. సొంతంగా కథల్ని తానే రాసుకుంటాడు. ఇలాంటి క్వాలిటీలు ఉన్న రేర్ ఆర్టిస్ట్ కావడంతో నిర్మాతలు నమ్మకంగా ముందుకెళ్తున్నారు.

# వీరమల్లు.. క్రిష్ కూడా బిజీబిజీగా..

టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి గురించి అందరికీ తెలిసిందే. తన మేకింగ్ అండ్ టేకింగ్ తో ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. స్పెషల్ ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు ఘాటీ మూవీతో బిజీగా ఉన్నారు. స్టార్ హీరోయిన్ అనుష్క లీడ్ రోల్ లో నటిస్తున్న ఆ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. అయితే దాని కన్నా ముందు క్రిష్ దర్శకత్వం వహించిన హరిహర వీరమల్లు చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఆ సినిమాలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ లో నటించారు. భారీ బడ్జెట్ తో ఏఎం రత్నం దర్శకత్వం వహించిన ఆ చిత్రం.. ఇప్పుడు జులై 24న రిలీజ్ కానుంది. ఐదేళ్ల పాటు సెట్స్ పై ఉన్న ఆ మూవీ.. థియేటర్స్ లో మరో ఎనిమిది రోజుల్లో సందడి చేయనుంది. దీంతో ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. అయితే క్రిష్.. వీరమల్లు మూవీకి ముందు దర్శకుడిగా వ్యవహరించారు. మూడేళ్ల పాటు పనిచేశారు. షూటింగ్ ను చాలా వరకు కంప్లీట్ చేశారు. స్క్రిప్ట్ ను సినిమా రూపంలో మార్చారు. ఆ తర్వాత అనూహ్యంగా ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు క్రిష్. దీంతో జ్యోతి కృష్ణ ఆ బాధ్యతలు తీసుకుని సినిమాను కంప్లీట్ చేశారు. కానీ క్రిష్ ను మాత్రం ఎవరూ మర్చిపోరు. సినిమాకు సంబంధించిన పూర్తి అవగాహన ఆయనకు ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఎందుకంటే 75 శాతం చిత్రీకరణ పూర్తి చేశారని టాక్ ఉంది.అయితే ఇప్పుడు వీరమల్లు ప్రమోషన్స్ టైమ్ లో ఆయన కనపడకపోవడంతో సినీ ప్రియులు, అభిమానులు ఫీల్ అవుతున్నారు. ఒక్కటంటే ఒక్క ఈవెంట్ లో కూడా సందడి చేయకపోవడంతో పెద్ద లోటుగా భావిస్తున్నారు. కనీసం ఒక్క ఇంటర్వ్యూ అయినా ఇస్తారని ఆశించినా.. అది కూడా లేదని నెట్టింట కామెంట్లు పెడుతున్నారు. కానీ ప్రమోషన్స్ కు వచ్చినా రాకపోయినా కష్టాన్ని ఎప్పుడూ మర్చిపోమని అంటున్నారు. అదే సమయంలో క్రిష్ కు ఇప్పుడు వీరమల్లు ప్రమోషన్స్ లో పాల్గొనే అంత టైమ్ లేదని మరికొందరు చెబుతున్నారు. ఎందుకంటే ఆయన తెరకెక్కిస్తున్న ఘాటీ ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ఇంకా కంప్లీట్ అవ్వకపోవడంతో కొత్త డేట్ ప్రకటించలేదు. దీంతో వాటిని దగ్గరుండి పూర్తి చేస్తున్నారని తెలుస్తోంది. అందుకే వీరమల్లు ప్రమోషన్స్ లో పాల్గొనడం లేదని సమాచారం. మరి నిజమేంటో ఆయనకే తెలియాలి.




# దిష్టి తగిలేలా మెగా కపుల్

టాలీవుడ్ మోస్ట్ బ్యూటీ ఫుల్ కపుల్స్‌లో మెగా హీరో వరుణ్ తేజ్ - లావణ్య త్రిపాఠి దంపతులు ఉంటారు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలం పాటు ప్రేమలో ఉన్న వీరిద్దరూ 2023లో ఇటలీలోని టస్కానీలో వివాహం చేసుకున్నారు. మెగా ఫ్యామిలీ తో పాటు సన్నిహితులు, స్నేహితులు ఈ వివాహానికి హాజరు అయ్యారు. పెళ్లి తంతు వైభవంగా జరిగింది. పెళ్లి వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు వీరిద్దరు కలిసి ఉన్న ప్రతి ఫోటో నెట్టింట వైరల్ కావడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ మధ్య కాలంలో వరుణ్-లావణ్య త్రిపాఠి కలిసి ఉన్న పోటో సోషల్ మీడియా ద్వారా రాకపోవడంతో అభిమానులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు వరుణ్-లావణ్యల కొత్త ఫోటో సోషల్ మీడియా ద్వారా వచ్చింది. ఎప్పటిలాగే ఈ ఫోటోకు నెటిజన్స్ నుంచి మంచి స్పందన దక్కింది. మెగా ఫ్యాన్స్ ఈ ఫోటోను తెగ షేర్ చేసుకుంటూ లైక్ చేస్తున్నారు. మరికొందరు ఈ ఫోటోలో ఇద్దరు చాలా బాగున్నారు అంటూ కామెంట్ చేస్తున్నారు. లావణ్య త్రిపాఠి ప్రస్తుతం గర్భంతో ఉన్న విషయం తెల్సిందే. మే నెలలో వీరు తాము తల్లిదండ్రులం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దాంతో అతి త్వరలోనే మెగా ఫ్యామిలీ ఇంట కొత్త మెంబర్ యాడ్ కాబోతున్నాడు. లావణ్య గర్భవతిగా ఉన్న ఈ సమయంలో మరింత అందంగా కనిపిస్తున్నారు అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలో వీరిద్దరినీ చూస్తే ఎవరి దిష్టి అయినా తగిలేలా ఉందని కొందరు కామెంట్ చేస్తున్నారు.



# హీరో రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు మృతి



టాలీవుడ్ హీరో రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని రవితేజ నివాసంలో నిన్న రాత్రి రాజగోపాల్ రాజు తుదిశ్వాస విడిచారు. దీంతో రవితేజ ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఈ విషయం తెలిసిన టాలీవుడ్ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. రవితేజ సన్నిహితులు, ఇతర నటులు ఉదయాన్నే ఆయన ఇంటికి చేరుకుని రాజగోపాల్ రాజు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు.రాజగోపాల్ రాజుకు ముగ్గురు కుమారులు కాగా, వారిలో రవితేజ పెద్ద కుమారుడు. రెండో కుమారుడు భరత్ 2017లో కారు ప్రమాదంలో మరణించారు.